ANDHRA JYOTI, VIJAYAVADA. Regd. No. HVJ-37

★★★★ Telephones : 74212, 74313

ఆంధ్రజ్యోతి

నంపుటి 17 నంచిక 350 | విజయవాడ, జూన్ 25, 1977 శనివారం | 6 పేజీలు 30 పైసలు

123611

మూడు కోట్ల నిరక్షరాస్యులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24 — మన రాష్ట్రంలో 3,49,79,519 మంది నిరక్షరాస్యులు వున్నారు. అందులో పెద్దవారు 1,64,05,565 మంది. నిరక్షరాస్యతా నిర్మూలనానికి రెండు పథకాలు కొనసాగుతున్నట్టు, 1976-77 లో 10.80 లక్షల రూపాయలు ఇందుకు మంజూరు అయినట్టు విద్యామంత్రి శ్రీ కృష్ణారావు నిన్న శాసన సభలో శ్రీ రామశర్మ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

శ్రీ గీతా టెక్స్‌టైల్స్

గ్రూప్ ఆఫ్ మిల్స్ షో రూమ్

చౌదరి బిల్డింగ్, మొదటి అంతస్తు, గుంటూరు-3.

ది 23-6-77 నుండి అన్నిరకముల వస్త్రములపై రు.కి 5% నుండి 15% రిబేటు యివ్వబడును.

గోదావరి ముఖద్వారం వద్ద సముద్రంలో పెట్రోల్ త్రవ్వకానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి తగు సహాయం

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24 — గోదావరి ముఖద్వారం ప్రాంతంలో సముద్రంలో పెట్రోలు త్రవ్వకాల పనులలో పెట్రోలు, సహజ వాయువుల కమిషన్‌కు అవసరమైన సహాయాన్ని అందజేయగలమని ఎత్తైన జలాశయ మంత్రి శ్రీ వి. పుదుషోత్తమరెడ్డి నేడు శాసనమండలిలో హామీ ఇచ్చారు.

శ్రీ ఎ. చెంగల్ రెడ్డి ప్రధాన ప్రశ్నపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు జవాబిస్తూ అయన పై హామీ ఇచ్చారు. అధ్యక్ష స్థానంలో శ్రీ ఎన్. వెంకటసుబ్బయ్య వున్నారు.

పెట్రోల్ త్రవ్వకాలకు సంబంధించిన కార్యక్రమాలను పెట్రోల్, సహజవాయువుల కమిషన్ స్వయంగా ఏర్పాటుచేసుకోవలేదా అని శ్రీ పాలడుగు వెంకటరావు ప్రశ్నించగా, పెట్రోల్ త్రవ్వకాలు రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తాయని, అందుచేత అటువంటి చర్యలకు అవసరమైన సహాయాన్ని అందజేయడానికి రాష్ట్రం సిద్ధంగా వుందని మంత్రి చెప్పారు.

తొలుత శ్రీ చెంగల్‌రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ, కమిషన్ లారీ వాహనాల రవాణాకోసం బ్రిడ్జిలు, రోడ్లను అభివృద్ధిపరిచే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 18 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్టు తెలియచేశారు.

కమిషన్ అడిగిన అన్ని సౌకర్యాలు కల్పించామని, డ్రిల్లింగ్ రిగ్ పొందేవరకు మాత్రం ఏర్పాటు చేయవలసి వుందని మంత్రి చెప్పారు. ఈ రిగ్ హైదరాబాద్ లేదా భారత్ హెవీ ఎలక్ట్రికల్స్‌వద్ద సిద్ధంగా వుంచుతారు.

పర్వతాలు శ్రీ కె. రోశయ్య, పాలడుగు వెంకటరావు, ప్రగడ కోటయ్య, చెంగల్ రెడ్డి, తదితరులు అనుబంధ ప్రశ్నలు వేశారు.

టూరిజం అభివృద్ధికి చర్యలు

శ్రీ చెంగల్ రెడ్డి మూల ప్రశ్నపై తలెత్తిన అనుబంధ ప్రశ్నలకు టూరిజం శాఖ మంత్రి శ్రీ దేవానందరావు సమాధానమిస్తూ, విశాఖపట్నం, భీమునిపట్నం సముద్రతీర ప్రాంతాలుగా అభివృద్ధిచేసే సంకల్పం వున్నట్టు చెప్పారు. ఈ ప్రాంతాలలో కాటేజీల నిర్మాణం కోసం అయిదు చోట్లను ఎన్నిక చేసినట్టు కూడా చెప్పారు.

విశాఖపట్నం ప్రాంతంలో "మోటెల్" నిర్మించే ప్రతిపాదన వుందని కూడా మంత్రి చెప్పారు. టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులతో తాను ఇటీవల ఆ ప్రాంతంలో పర్యటించి వచ్చానని కూడా మంత్రి చెప్పారు.

విశాఖపట్నం, భీమిలి మధ్య కాటేజీల నిర్మాణం కోసం 50 ఎకరాల స్థలం సేకరించినట్టు అయన వెల్లడించారు.

1982 వరకు రాష్ట్రంలో టూరిస్టు కేంద్రాల అభివృద్ధికి కేంద్రం సహాయం అందకపోవచ్చునని కేంద్రం చెప్పినదానిపై మంత్రి పెక్కు అనుబంధ ప్రశ్నలు ఎదుర్కొనవలసి వచ్చింది.

రాష్ట్రంలో సముద్రతీర ప్రాంతాలలో విశ్రాంతి కేంద్రాల అభివృద్ధికి కొంత సహాయం పొందే నిమిత్తం తాను త్వరలో ఢిల్లీ వెళ్ళగలనని శ్రీ దేవానందరావు శ్రీ చెంగల రెడ్డికి చెప్పారు.

ఇటీవల తాను ఇందరు వెళ్ళి కృష్ణా జిల్లా కలెక్టరుతో చర్చలు జరిపానని. మంగినపూడి బీచ్‌లో కాటేజీల నిర్మాణం కోసం స్థలమివ్వడానికి చర్యలు గైకొనగలమని అయన చెప్పారని మంత్రి. శ్రీ కోటేశ్వరరావుకు సమాధానమిస్తూ తెలిపారు.

ఆరకు లోయలో 1.60 లక్షల ఖర్చుతో గెస్టుహౌస్ నిర్మిస్తున్నామని అది రెండు నెలలలో పూర్తికాగలదని మంత్రి చెప్పారు.

కొత్త డిగ్రీ కాలేజీల సమస్య

నిధుల కొరత కారణంగా. శ్రీకాకుళం జిల్లా పాలకొండలో డిగ్రీ కళాశాల ప్రారంభించడం సాధ్యంకాదని విద్యా మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు శ్రీ ఎం. బాలకృష్ణమ్మకు జవాబుగా చెప్పారు.

బడ్జెటులో కొత్త కళాశాలకు నిధులు కేటాయింపు లేదన్నారు. కొత్తగా డిగ్రీ కాలేజీలను అనుమతించే అవకాశం లేక పోవచ్చునని మంత్రి చెప్పారు.

అసెంబ్లీ నియోజకవర్గానికి హద్దులతో తాలూకా పంచాయతీల హద్దులను సమానం చేసే ప్రతిపాదన ప్రభుత్వానికిలేదని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు శ్రీ పి. రామారావు ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

ఎరిపాలనా సౌలభ్యం కోసం తాలూకా, మండలాలకు ఒకే హద్దు వుంచే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నదని కూడా మంత్రి చెప్పారు.

దీనికి ఇంకా తుదిరూపం ఇవ్వలేదని. రెవిన్యూశాఖతో చర్చలు జరుగుతున్నాయని శ్రీ లక్ష్మణదాసు వెల్లడించారు. ఈ ప్రతిపాదనవల్ల మండలాల సంఖ్య తగ్గవచ్చునన్నారు.

మండలాల పునర్వ్యవస్థీకరణ తర్వాతే లేక ముందో ఎన్నికలు ఎప్పుడు జరిగేది తాను స్పష్టమైన జవాబు ఇవ్వజాలనని మంత్రి అన్నారు. గిరిజన బ్లాక్‌లను మార్చబోవన్నారు.

వ్యవసాయ, గ్రామీణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

—రాజ్యసభలో మంత్రి హామీ

న్యూఢిల్లీ, జూన్ 24— ఆదరణకు నోచుకోకుండా వుండిపోయిన గ్రామీణ వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం దృఢసంకల్పంతో వున్నదని కేంద్రకార్మిక మంత్రి శ్రీ రవీంద్రవర్మ రాజ్యసభలో ప్రకటించాడు.

ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ లక్ష్మణ్ మహాపాత్రో అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ పాలిత సమస్యల అవగాహనకు అనుసంధాన గ్రామీణ కార్మికుల సమస్యలు ఏర్పాటుచేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదని శ్రీ వర్మ అన్నారు. గ్రామీణ రంగంలోని అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి కార్మిక మంత్రిత్వశాఖలో ఒక విభాగం ఏర్పాటుచేయాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ యోగేంద్రశర్మ చేసిన సూచనతో మంత్రి ఏకీభవించాడు.

స్టేట్ బ్యాంక్ అధికారులు

స్టేట్ బ్యాంకు ఆఫీసర్లను, వేధించడం, కక్షసాధింపు చర్యలకు గురిచేయడం గురించి నిర్దిష్టమైన ఫిర్యాదులు తన దృష్టికి తెస్తే తాను వెంటనే పరిశీలించగలనని అర్థిక మంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ నేడు లోక్‌సభలో హామీ ఇచ్చారు.

స్కాలర్‌షిప్స్ పంపిణీకి మంత్రి కావాలా?

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24— స్కాలర్‌షిప్పులకై బడ్జెట్టులో 34 లక్షల రూపాయలు మాత్రమే కేటాయించడాన్ని వెనుకబడిన తరగతుల తరఫున ప్రత్యేకంగా ఒక మంత్రి వుండాలని శ్రీ ప్రగడ కోటయ్య (కాం) నిన్న శాసనమండలిలో బడ్జెట్‌పై ప్రసంగిస్తూ ప్రశ్నించాడు.

ఈ స్కాలర్‌షిప్ మొత్తాన్ని పంపిణీ చేయటానికి, రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల వారికి గల దాదాపు 225 హాస్టళ్ళకు తనిఖీకి ఒక క్లర్కు, ఒక సెక్రటరీ వుండేదా? ప్రత్యేకంగా మంత్రి ఎందుకు? అని అయన విమర్శించాడు.

హరిజనులకు ఒక మంత్రిని, గిరిజనులకు ఒక మంత్రిని, వెనుకబడిన తరగతులకు ఒక మంత్రిని, స్త్రీ సంక్షేమానికి ఒకరిని నియమించడం అవసరం కాకుండా వుందని శ్రీ కోటయ్య అన్నాడు.

జైలులో శాసన సభ్యుని ప్రమాణ స్వీకారం

కలకత్తా, జూన్ 24— బెంగాల్ శాసన సభ్యుడుగా ఎన్నికైన సత్యరంజన్ బాపూలి అనే రాజకీయ ఖైదీ జైలులోనే ప్రమాణ స్వీకారం చేస్తారని ముఖ్యమంత్రి జ్యోతిబసు ప్రకటించాడు.

శ్రీ రాణాపై ఇతర రాష్ట్రాలలో కూడా కేసులు పెండింగులో వున్నందున అయనను విడుదల చేయడం సాధ్యం కాలేదని ముఖ్యమంత్రి అన్నాడు.

అసెంబ్లీ స్పీకర్ ఎన్నిక జరిగిన వెంటనే అయన జైలుకు వెళ్ళి, శ్రీ రాణా చేత ప్రమాణ స్వీకారం చేయిస్తాడు.

శాసన మండలిలో ఛలోక్తులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు జూన్ 24 - జంట నగరాలలో ముఖ్యంగా శాసన సభ్యుల వసతి సమస్యలు తరచుగా విద్యుత్ శక్తి సరఫరా నిల్చిపోతుందని కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. రోశయ్య నేడన్న శాసనమండలిలో పేర్కొన్నాడు చేశాడు.

బడ్జెట్ పై శ్రీ రోశయ్య ప్రసంగిస్తూ విద్యుత్ శక్తి అంతరాయాన్ని ప్రస్తావించి "కర్మాగారాలలో ఏ అనుభవం ఎలా వుంది అధ్యక్షా" అంటూ సభాధ్యక్షుడు శ్రీ వివర్తి వెంకటసుబ్బయ్యను ప్రశ్నించాడు.

"మాకు అలాగే వుంది. విద్యుత్ శక్తి మండలికి లేఖ కూడా వ్రాశాను. సరఫరా పెరుగు వాలేరు కాని లేఖ చేరినట్లు మాత్రం నర్తమానం అందింది" అని శ్రీ వివర్తి వెంకటసుబ్బయ్య అన్నాడు.

శాసనమండలిలో మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి వెల్లడి



9 మంది సభ్యులతో బీహార్‌లో జనతా మంత్రివర్గం ప్రమాణ స్వీకారం

పాట్నా, జూన్ 24 — శ్రీ కర్పూరీ ఠాకూర్ నాయకత్వాన బీహార్‌లో నేడు తొమ్మిదిమంది సభ్యులతో కూడిన జనతా పాలన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేసింది.

గవర్నర్ శ్రీ జగన్నాథ్ కౌశల్ శ్రీ ఠాకూర్ చేత, మంత్రివర్గ సభ్యులచేత ప్రమాణ స్వీకారం చేయించారు.

రాష్ట్రభవన్ ఆవరణలో పెద్ద షామియానాలో ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుండగా కురిసిన వర్షానికి అతిథులు తడిసి ముద్దయిపోయారు.

వర్షంవల్ల ప్రమాణ స్వీకారోత్సవం అరగంట ఆలస్యం అయినది.

ముఖ్యమంత్రి శ్రీ ఠాకూర్‌తోపాటు శ్రీయుతులు కైలాసపతి మిశ్రా, భోగేశ్వరీ మండల్, కపిలదేవ్‌సింగ్, అనూప్‌లాల్ యాదవ్, వచ్చిదానంద్‌సింగ్, జగదీశ్ హంస్దాస్, శ్రీమతి సుమిత్రాదేవి ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రమాణస్వీకారోత్సవానికి పాట్నా హైకోర్టు న్యాయమూర్తులు ప్రతిపక్ష నాయకుడు శ్రీ రామ్‌లఖన్‌సింగ్ యాదవ్ శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీ సుతి రాజేశ్వరి సరోజ్‌దాస్, సీనియర్ అధికారులు, ఎం. పి. లు, శాసనసభ్యులు, జనతాపార్టీ అభిమానులు హాజరైనారు.

ప్రమాణస్వీకారానంతరం పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ సోమవారం నాడు మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని శ్రీ ఠాకూర్ అన్నారు. అదేరోజున ఆ కొత్తమంత్రులు ప్రమాణస్వీకారంచేస్తారు.

ఆ కొత్త మంత్రుల జాబితాకు జనతా పార్టీ అధిష్ఠానవర్గం ఆమోదం తెలిపిన శ్రీ ఠాకూర్ నేడు ఢిల్లీకి వెడుతున్నారు.

తమ మంత్రివర్గ సభ్యుల సంఖ్య 32కు మించదని ఆయన అన్నారు.

మంత్రివర్గంలో అన్నివర్గాలకు ప్రాతినిధ్యం కలిగించడం జరుగుతుందని ఆయన అన్నారు.

పోలవరం బరాజ్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24— పోలవరం బరాజ్ నిర్మాణానికి 200 నుంచి 250 కోట్ల రూపాయలు ఖర్చుకాగలవని, దాన్ని అంచనా ప్రణాళికలో చేర్చించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఇరిగేషన్ మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు నేడు శాసన సభలో శ్రీ వంకా సత్యనారాయణ, శ్రీ ఎం. నాగిరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఈ ఏడు డిసెంబర్ నాటికి పథకం పూర్తవుతుందన్నారు. అనుకున్న దానికంటే పై లెవెలులోనే రాయి లభిస్తున్నదని, సాంకేతిక నిపుణుల సలహా పొందుతున్నామని మంత్రి చెప్పారు. ఈ ప్రాజెక్టువల్ల శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలలో 18 లక్షలఎకరాలుసాగులోకి వస్తాయన్నారు

శ్రీ రాజ్‌నారాయణ్ వ్యాఖ్యపై లోక్‌సభలో వాగ్వివాదం

న్యూఢిల్లీ, జూన్ 24— భాషా సమస్యపైన కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ రాజ్‌నారాయణ చేసిన ఒక వ్యాఖ్యపై తీవ్ర ఆవేశాలు లోక్‌సభలో నిన్న ఉద్రిక్త వాతావరణం సృష్టించడంతో సభా కార్యకలాపాలకు అరగంటసేపు అంతరాయం కలిగింది.

సభలో తీవ్రమైన గందరగోళం చెలరేగింది. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తన సహచరుని వ్యాఖ్యకు తాను స్వయంగా విచారం వ్యక్తంచేసిన తర్వాత కాని సభ్యులు కాంతించలేదు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. రాజగోపాలనాయుడు ఇంగ్లీషులో అడిగిన ప్రశ్నకు హిందీలోనే సమాధానమిస్తానని శ్రీ రాజ్‌నారాయణ్ పట్టుపట్టడంలో గందరగోళం ప్రారంభమైనది. ఏ సభ్యుడికైనా తనకు బాగావచ్చిన భాషలో మాటాడే హక్కు వున్నదని స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి స్పష్టంచేసినా, ఆందోళన కొనసాగింది.

దక్షిణ రాష్ట్రాలకు చెందిన కాంగ్రెస్, అన్నా డి.ఎం.కె సభ్యులు ఆందోళన విరమణ తెలపడం మానలేదు.

సభ్యులు తమ నిరసనాన్ని బట్టి ఇంగ్లీషు లోనో, హిందీలోనో ప్రసంగించే స్వేచ్ఛ వుండాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై. బి. చవాన్ కూడా పేర్కొన్నారు.

భాషా సమస్యపై వివాదాన్ని సభలో లేవదీయవలదని, అది దేశానికి శ్రేయస్కరం కాదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ప్రధాని నిరాకరం ప్రకటించిన తర్వాత మరుసటి ప్రశ్నను స్పీకర్ చేపట్టారు. అలాగే తాను సమాధానం మొదలు పెట్టి శ్రీ రాజ్‌నారాయణ్ అన్నారు

శ్రీ రాజ్‌నారాయణ్ వ్యాఖ్య రికార్డు నుంచి తొలగించడానికి వైఖరి ఎలా అని అడిగారు.

తదుపరి సభలో వ్యక్తి వ్యక్తి ప్రశ్నకు సమాధానమిస్తూ "నేను వ్యక్తిగతంగా ఏమీ అనలేదని అన్నాడు.

లోకంతీరు

"అయినా! ఓ పెద్ద పబ్లిషర్. అన్నీ రచయితల పుస్తకాలు వేస్తాడు!"

వచ్చే సెప్టెంబరు నాటికి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నివేదిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూన్ 24— విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీ ప్రాజెక్టుపై దస్తూర్ కంపెనీ తయారుచేసిన నివేదికలోని వివరాలన్నీ ఈ సంవత్సరం సెప్టెంబరువరకే స్టీల్ అథారిటికి సమర్పించవచ్చునని భావిస్తున్నారు.

ఆ ప్రాజెక్టుపై యిప్పటికే సుమారు 3.83 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్టు. 1977-78 బడ్జెట్టులో ఒక కోటి రూపాయలు కేటాయించినట్టు కేంద్ర సమాచార శాఖ తెలియజేసింది.

ఇదిలా వుండగా, సమగ్ర ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం పని నిలకడగా కొనసాగుతున్నదని. ప్రాథమిక సౌకర్యాలను త్వరితగతిని అభివృద్ధిచేస్తున్నారు. సుమారు 6400 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకోవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మరి 3600 ఎకరాల భూమిని స్టీల్ అథారిటికి అప్పగించడం జరిగిందని అధికారవర్గాలు తెలియజేశాయి.

ఆ ఫ్యాక్టరీ, చుట్టుపట్ల ప్రాంతాలు, పట్టణ నిర్మాణం విషయంలో సర్వే కార్యక్రమాలు పూర్తి చేసింది.

ఆ ఫ్యాక్టరీకి కావలసిన ముడిసరుకుల వనరులను గుర్తించి. వివిధ ముడి పదార్థాలను పరిశీలించడం కూడా పూర్తయ్యింది.

రైల్వే అధికారులు ట్రాఫిక్ సర్వేను పూర్తిచేశారు.

విశాఖపట్టణానికి మన్నవరాయి రవాణాకు లింక్ మార్గం తుది సర్వే కూడా రైల్వే అధికారులు పూర్తిచేశారు.

పట్టణ నిర్మాణ పథకం తయారు బాధ్యతను ఎనులు, గృహ నిర్మాణ మంత్రిత్వ శాఖకు అప్పగించారు. ఫ్యాక్టరీకి, పట్టణానికి కావలసిన నీరు గోదావరి నది నుంచి సమకూర్చాలని తలపెట్టారు. ఫ్యాక్టరీకి, పట్టణానికి కావలసిన విద్యుత్శక్తిని ఆంధ్రప్రదేశ్ విద్యుత్శక్తి బోర్డు సమీపంలోని తమిళనాడులోని కడమ్ జలాశయం నుంచి తీసుకొనవచ్చు.

నివిధ సర్వేలకు, అధ్యయనాలకు, ప్రారంభపనులకు ప్రస్తుత సంవత్సరంలో ఇప్పటికే 20 లక్షల రూపాయలు విడుదల చేశారు.

మోతుకూర్ పోలీసు స్టేషన్‌లో స్త్రీ మృతిపై అసెంబ్లీలో ప్రస్తావన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24— నెల్లూరు జిల్లా మోతుకూర్ పోలీసుస్టేషనులో ఈనెల నాల్గవ తేదీన శ్రీమతి పరిమళోటి రమణమ్మ మృతికి దారితీసిన సంఘటనపై ప్రస్తుతం జరుగుతున్న న్యాయవిచారణ పూర్తి అయిన తరువాత బాధితులపై కఠిన చర్య తీసుకొనడం జరుగుతుందని ఆంధ్రశాఖ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి నేడు శాసనసభకు హామీ ఇచ్చారు.

శ్రీమతి రమణమ్మ శవాన్ని పరీక్ష జరిపిన డాక్టరు యిచ్చిన ప్రాథమికనివేదిక ప్రకారం పోలీసులు పేర్కొన్నట్లు అమె దానిలో పడటం వలన మృతిచెందలేదని అర్థిక మంత్రి చెప్పారు.

నెల్లూరు సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ సంఘటనపై చర్యలు చేస్తున్నారని. పనిచేయక రాగానే తగు చర్య తీసుకొనడం జరుగుతుందని ఆర్థికమంత్రి చెప్పారు.

మార్క్సిస్టు సభ్యుడు శ్రీ ఎం. ఓంకార్ 329వ నిబంధన క్రింద ఈ సంఘటనను ప్రభుత్వ దృష్టికి తీసుకు రాగా. ఆర్థిక మంత్రి ఈ క్రింది ప్రకటన చేశారు.

గోపాలపురానికి చెందిన ఎద్దుల గొయ్యి ఈ నెల 13వ తేదీన తత్కాలికంగా నుంచినట్లుగా సమాచారం అందగా పోలీసు ముగ్గురు ఎస్. ఐ. లు పోయినట్లు మోతుకూరు పోలీసు స్టేషనులో విచారణ చేశారు. ఈనెల 23వ తేదీనుంచి శ్రీమతి పరిమళోటి తన యింటిలోనే వున్న అదే గ్రామానికి చెందిన శ్రీమతి పరిమళోటి

[మిగిలిన పేజీలో]

బియ్యం మిల్లుల నుంచి లక్షల మేరకు మామూళ్లు

—నిఘా విభాగంపై శ్రీ శ్రీరాములు ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24— నిఘా విభాగంపై ప్రతిపక్షనాయకులు శ్రీ ఎ. శ్రీరాములు నేడు తెచ్చిన అవినీతి ఆరోపణలు సభవారిని ఆశ్చర్య పరచాయి.

రాష్ట్రంలో నిఘా శాఖవారు బియ్యం మిల్లు ఒక్కింటికి వెయ్యి రూపాయలు వసూలుచేస్తున్నారు. ఇది మామూలు. ఒక్క పశ్చిమ గోదావరి జిల్లాలో నాలుగు లక్షల రూపాయలు వసూలు చేశారు. ఈ వివరాలు అవినీతి నిరోధక శాఖ విచారణ జరిపింది. పరిశీలనగా యాదువురు అధికారులు బదిలీ అయ్యారు. ఈ కుంభకోణంలో వున్నత స్థానంలోవారి పిల్లల హస్తం వుంది. హైదరాబాద్‌లోని బ్లూ మూన్ హోటల్‌కు మద్రాసు నుంచి అమ్మాయిలను తెచ్చారు.

ఈ వ్యవహారమై మంత్రి ప్రకటన చేయాలని శ్రీ శ్రీరాములు కోరారు.

శ్రీ ఎం. నారాయణ రెడ్డి అడిగిన ప్రశ్నకు శ్రీరాములుగారికిగేదానికి సంబంధంలేదని, స్వల్ప వ్యవధి ప్రశ్న వస్తే సమాధానం చెబుతున్నానని మంత్రి శ్రీ భక్తా మద్వారాయుడు చెప్పారు. అంతేగాక, శ్రీరాములుగారి విమర్శ నిఘా శాఖ నంతటిని కించపరచేదిగా వుందన్నారు.

అయితే, సభ్యులు పెక్కుమంది దీనికి సమాధానం కోరగా సోమవారం చెబుతామని మంత్రి అంగీకరించాడు.

పత్రికలపై చట్టబద్ధ చర్య

అత్యయిక పరిస్థితి కాలంలో అయిదు పత్రికలపై మాత్రమే చట్టబద్ధంగా చర్య తీసుకున్నట్టు శ్రీ పి. రంగారెడ్డి చెప్పారు.

నృశంస సంఘటనలు రెండు, పరిష్కారం, విస్తరణలు. పంజా (ఎకాంకిక నాటిక)లు ప్రజలలో ద్వేషం రెచ్చగొట్టి, ప్రభుత్వంపై అభిమానం పోగొట్టేవిగా వున్నందున చర్య తీసుకొన్నామన్నారు.

శ్రీమతి ఈశ్వరీబాయి అడిగిన ఈ ప్రశ్నకు అనుబంధంగా శ్రీయుతులు ఎం. నాగిరెడ్డి, వంకా సత్యనారాయణ, ఎ. శ్రీకృష్ణ, జనార్దనరెడ్డి ఇవ్వప్రశ్నలు వేశారు. మంత్రి చెప్పిన సమాధానాలు సిద్ధ అయిందా లని ఈశ్వరీబాయి చిత్రించారు. దీనిపై అర్థ గంట చర్చ కావాలని శ్రీ ఎ. శ్రీరాములు కోరగా. రెండు గంటల చర్చకు సిద్ధమని శ్రీ రంగారెడ్డి తెలిపారు. శ్రీనివాసులురెడ్డి అడిగిన మరో ప్రశ్నకు జవాబిస్తూ, నల్గొండజిల్లాలో 190 పత్రికల డిక్లరేషన్లు రద్దుచేసినట్టు చెప్పారు. తిరిగి కోరితే ఇస్తామన్నారు.

షెడ్యూల్డుకుల అభ్యర్థులకు ఉద్యోగాలు

షెడ్యూల్డు కులాల, తెగల అభ్యర్థులు లభించనప్పుడు ఆ పోటీలో వెనుకబడిన వారికి ఉద్యోగాలిచ్చే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు మంత్రి శ్రీ చొక్కారావు అన్నారు.

తొలుత శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబుగా 977 మంది వ్యవసాయ పట్టభద్రులు నిరుద్యోగులుగా వున్నారని, ఇటీవల సర్వేలవల్ల వీరిసంఖ్య 899 గా తేలిందన్నారు. షెడ్యూల్డు కులాల, తెగలవారి నిమిత్తం 61 ఉద్యోగాలున్నాయి, ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిలో ఒక్కరూ లేరన్నారు.

కేంద్రం అమోదించిన ఒక పథకం కింద 260 మంది వ్యవసాయ పట్టభద్రులకు ఉద్యోగావకాశాలు వున్నాయని శ్రీ చొక్కారావు తెలియజేశారు.

వ్యవసాయ శాఖలో ఉద్యోగుల అవసరంవున్నా, నిధుల కొరతవలన భర్తీ చేయలేక పోతున్నామన్నారు.

శ్రీమతి ఈశ్వరీబాయి వాదనను మంత్రి తిప్పికొడుతూ, అర్హులైన షెడ్యూల్డు కుల, తెగ అభ్యర్థి భాళీగావున్నట్టు చూపమన్నారు.

విశాఖపట్నం మంది ఇచ్చాపురం వరకు సముద్రతీరం వెంట 28 కోట్ల రూపాయల ఖర్చుతో బస్తవారికి ఉపయోగపడే రోడ్డు నిర్మించడానికి ప్రతిపాదన వున్నట్టు వర్క్స్ శాఖ మంత్రి శ్రీ తనమోలు వెంకటరావు చెప్పారు. శ్రీ పి.వి.రమణ శ్రీ పి. శ్రీరామమూర్తి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ రోడ్డువలన ఇంకా చేపట్ట లేదన్నారు.

భగవాన్ శ్రీసత్యసాయిబాబాకళాశాల కమిటీ

తాడికొండ - గుంటూరు జిల్లా

అర్హతగల అభ్యర్థులనుండి ఇంగ్లీషు, తెలుగు, కామర్స్, ఎకనామిక్స్, పొలిటిక్స్, బోటని, జూయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీలలో జూనియర్ లెక్చరర్లు అప్లికేషన్లు 1-7-1977 లోగా కోరబడుచున్నవి. అప్లికేషను నరలు నాగార్జున యూనివర్సిటీ రిజిస్ట్రార్ వారికి పంపవలెను.

విద్వాన్ గొగినేని కనకయ్య

సెక్రటరీ & కరిస్పాండెంట్.

కొట్టవద్దు !! తిట్టవద్దు !! నెట్టవద్దు !!!

మీ అబ్బాయి పరిణతిలో { కావలసింది శిక్షకావు / కావలసినది ఉత్తమ శిక్షణ

ఉత్తమ శిక్షణ అంటే
నిలబడేను మరొకవారి చెప్పుటమెకాదు
మీ అబ్బాయిని చదివి, చదువు చెప్పటంకాదు
అందునే ఉన్నత విద్యావంతులచే నిర్వహించబడు చున్న

విజ్ఞాన్ టుటోరియల్స్

చీరాల

6/18 బాపట్లపేట గుంటూరు 2. R. T. C. ఆఫీసువద్ద
7 [illegible] 21-7-77 [illegible]

DIRECTOR
L. [illegible]ATHAIAH
M. Sc., M. Ed., Dj

ఆంధ్రజ్యోతి

"తమసోమాజ్యోతిర్గమయ"

"రాజనారాయణీయం"

శ్రీ రాజ్‌నారాయణ్ ఏమీ మారలేదు. పార్లమెంటులో ప్రతిపక్ష సభ్యుడుగా వున్నప్పుడు ఎలా మాట్లాడేవారో, ఎలా ప్రవర్తించేవారో ఇప్పుడు కేంద్ర మంత్రిమండలి సభ్యుడైన తర్వాత కూడా అలాగే మాట్లాడుతున్నారు, అలాగే ప్రవర్తిస్తున్నారు.

అప్పటిలో ఆయన రోజుకొక వివాదాన్ని సృష్టిస్తూ వుండేవారు. ఎవరినో ఒకరిని రెచ్చగొడుతూ ఏదో వ్యాఖ్య చేస్తూ వుండేవారు. ఆయన రాజ్యసభలో వుంటే చాలు. కావలసినంత సందడి, అక్కర లేనంత అలజడి.

ఇప్పుడూ అంతే. అదే బాధ్యతారహితమైన ప్రవర్తన. అవే రెచ్చగొట్టే వ్యాఖ్యలు. ప్రమాణస్వీకారం చేసిన క్షణం నుంచి నేటి వరకు ఏదోఒక వివాదానికి ఆయన కేంద్రంగానే వుంటున్నారు. బహుశా ఆయన ఎప్పుడూ ఇంతే.

ఆయన సోషలిస్టుగా జీవితాన్ని ప్రారంభించారు. తర్వాత భారతీయ లోక్‌దళ్‌లో చేరారు. ఇప్పుడు జనతా పార్టీ నాయకులలో ఆయన ఒకరు. ఏ పార్టీలో వున్నా ఆయనకు అమిత ప్రతికరమైన వినోదం ఒక్కటే: అది "ఆంగ్లేజీ హటావో". ఆయనకు స్వభాష అయిన హిందీపట్ల వల్లమాలిన అభిమానం. ఇంగ్లీషు పట్ల అంతకంటె వల్లమాలిన ఏ ద్వేషం. ఈ రాగద్వేషాలతో ఆయన పలుసార్లు వలు వివాదాలకు కారణభూతులయ్యారు.

మొన్న లోక్‌సభలో ఆయన మరొక సారి ఇట్టి వివాదానికి కారకులయ్యారు. ఇప్పుడాయన ప్రతిపక్షసభ్యులుకారు. పాలకపక్షానికి చెందినవారు. పట్టి సభ్యులు కూడా కాదు. మంత్రిమండలిలో సభ్యులు. అయినప్పుడు పూర్వం వలె కాక ఆయన ఎంతో హుందాగా, ఎంతో బాధ్యతాయుతంగా మాట్లాడాలి. కాని, అలా మాట్లాడితే ఆయన రాజ్‌నారాయణ్ ఎందుకు అవుతారు?

ఆంధ్రప్రదేశ్ సభ్యులు శ్రీ రాజగోపాల్‌నాయుడు ఇంగ్లీషులో వేసిన ఒక ప్రశ్నకు శ్రీ రాజ్‌నారాయణ్ హిందీలో సమాధానమిచ్చారు. ఆయనకు ఇంగ్లీషు రాకకాదు. ఆ భాషలో ఆయన విద్యాధికుడే. అయినా, స్వదేశంలో ఇంగ్లీషులో వ్రాయను, ఇంగ్లీషులో మాట్లాడను అని ఆయన శపథం చేశారట.

ప్రయివేట్ వ్యక్తులకు ఇట్టి శపథాలు చెల్లవచ్చు. కాని, కేంద్ర మంత్రులకు ఇట్టి శపథాలు చెల్లుతాయా? హిందీతోపాటు ఇంగ్లీషు కూడా అధికారభాషే. అయినప్పుడు ఇంగ్లీషులో మాట్లాడను, వ్రాయను అని భీష్మించడం ఏ విధంగా సమర్థనీయం?

పోనీ, ఇంగ్లీషులో ప్రశ్నకు హిందీలోనే సమాధానమిచ్చారనుకుందాము. అది నియమ విరుద్ధం కాదు. రెండూ అధికారభాషలే కనుక. ఒకదానినుంచి మరొకదానికి తక్షణానువాద సౌకర్యాలున్నాయి కనుక హిందీలో సమాధానమివ్వడం ఆక్షేపణీయం కాకపోవచ్చు. కాని, ఈ సందర్భంలో శ్రీ రాజ్‌నారాయణ్ ఏదో వ్యాఖ్య చేశారట. అది ఏదైనదీ పత్రికలలో రాలేదు. కాని, దాన్ని పురస్కరించుకుని లోక్‌సభలో తీవ్ర స్థాయిలో వాదోపవాదాలు జరిగినవంటే. అరగంట సేపు సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగినవంటే అది ఎంతో అభ్యంతరకరమైనదే అయివుండాలి. ప్రధాని మొరార్జీ దేశాయ్ స్పందించితే తప్ప సభలో సద్దు మణగలేదట. ఇంతే కాదు. ఆయన తన సహానుంత్రి ఆ వ్యాఖ్యను నిజంగా చేసివుంటే అది చురదృష్టకరమైనదేనని, దానికి తాను విచారం వెలిబుచ్చుతున్నానని చెప్పారు. ఒక మంత్రి వ్యాఖ్యకు ప్రధాన మంత్రి విచారం ప్రకటించవలసి రావడాన్ని బట్టే దాని తీవ్రతను గ్రహించవచ్చు

అసలే దక్షిణ రాష్ట్రాలలో హిందీ రాష్ట్రాల పట్ల అపోహలున్నాయి. హిందీని తమపై బలవంతంగా రుద్దడానికి హిందీ రాష్ట్రాలు యత్నిస్తున్నవన్న అనుమానాలున్నాయి. శ్రీ రాజ్‌నారాయణ్ వంటి వారు ఇంగ్లీషులో మాట్లాడబోమని, అవతలి వారికి అర్థమైనా కాకపోయినా హిందీలోనే మాట్లాడుతామని మూర్ఖించడం ఈ అపోహలను, అనుమానాలను ఇనుమడింపజేస్తుందేగాని, ఉపశమింపజేయదు. వాటిని తొలగించడానికి ఒకటే మార్గం—కీర్తిశేషుడు నెహ్రూ ఇదివరలో వాగ్దానం చేసినట్టు, దక్షిణ రాష్ట్రాల వారు కోరినంత కాలం ఇంగ్లీషు అదనపు అధికార భాషగా, అనుసంధాన భాషగా కొనసాగాలి.

ఇటీవల మరొక అపోహ కూడా బయలుదేరింది. లోక్‌సభ ఎన్నికలలో ఉత్తర రాష్ట్రాలలో జనతాపార్టీ అఖండవిజయం పొందింది. దక్షిణాన అది అంతే అఖండంగా అపజయంపొందింది. ఇందువల్ల అది ఔత్తరాహుల పార్టీ అని కొందరు గిట్టనివారు అనుచితప్రచారం చేయడంజరిగింది. శ్రీ రాజ్‌నారాయణ్ వంటి జనతా పార్టీ నాయకులు ఈ ప్రచారం నిజంకాదని నిరూపించే రీతిలో ప్రవర్తించాలి గాని, ఏవో అనుచిత వ్యాఖ్యలు, శపథాలుచేసి దక్షిణాది వారి మనస్సులను నొప్పించడం భావ్యం కాబోదు.

ఇడీ అమీన్ క్షేమమని అధికారి ప్రకటన

నైరోబీ, జూన్ 24—ఉగాండా అధ్యక్షుడు ఇడీ అమీన్ క్షేమంగా వున్నారని, ఉపాధ్యక్షుడు కార్యకలాపాలు అనంతరం ఇప్పుడు విశ్రాంతి గైకొంటున్నారని అధికార ప్రకటన పేర్కొంటున్నది.

ఆయన అంతర్ధానం గురించిన వార్తలు బ్రిటిష్ దుష్ప్రచారమని అధికారి పేర్కొన్నారు.

పాకిస్తాన్‌కు ఆయుధాలు—అమెరికాలో తర్జన భర్జనలు

పాకిస్తాన్‌కు ఎఫ్—7 బాంబర్ విమానాలను అమ్మడాన్ని విచారించాలని అమెరికా ప్రభుత్వం నిశ్చయించినట్టు వార్తలు వచ్చాయి.

ఈ విమానాలు కావాలని పాకిస్తాన్ విమానదళాధిపతి ఇటీవల అమెరికాను సందర్శించినప్పుడు ఆయన ఇట్టి విమానాలు కావాలని అక్కడి ప్రభుత్వాన్ని కోరాడు. ఈ విమానం ఖరీదు తక్కువ. అయినా, ఇది రాడార్‌కు చిక్కకుండా కిందగా ఎగరగలదు. ఇది 15 వేల పౌండ్ల వరకు బరువుగల ఆయుధ సామగ్రిని మోయగలదు. ఇది గంటకు 698 మైళ్ళ వేగం వరకు పయనించగలదు. ఈ విమానాలను పాకిస్తాన్‌కు యివ్వడానికి అమెరికా మాజీ విదేశాంగ మంత్రి హెన్రీ కిసింజర్ అంగీకరించినట్టు లోగడ వార్తలు వచ్చాయి. ఏడాదికి. ఈ విషయాన్ని అమెరికాలోని ప్రముఖ పత్రికారచయిత జాక్ యాండర్సన్ బయటపెట్టాడు. ఫ్రాన్సు నుంచి న్యూక్లియర్ రీప్రాసెసింగ్ ప్లాంటును కొనాలన్న ప్రయత్నాన్ని పాకిస్తాన్ చేత విరమింపచేయడానికి ఆయన ఈ వాగ్దానాన్ని చేసినట్టు జాక్ యాండర్సన్ కథనం. ఫ్రాన్సు నుంచి ఆ ప్లాంట్‌ను పాకిస్తాన్ కొన్నట్టయితే, అది అమెరికానుంచి ఆర్థిక, ఆయుధ సహాయాన్ని కోల్పోగలదని కూడా కిసింజర్ పాకిస్తాన్‌ను హెచ్చరించారట.

ఈ యంత్రాన్ని పాకిస్తాన్ భవిష్యత్తులో ఫ్రాన్సు నుంచి తీసుకుంటుందో లేదో తెలియదు. ఈ సందర్భంలో ఫ్రాన్సుకు, పాకిస్తాన్‌కు లోగడ జరిగిన ఒప్పందాన్ని రద్దుచేయాలని ఫ్రాన్సు ఆలోచిస్తున్నట్టు ఆ మధ్య వార్తలు వచ్చాయి.

అయితే, ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి మొన్న జూన్ 12వ తేదీన ఒక ప్రకటన చేస్తూ పాకిస్తాన్‌కు ఈ యంత్రాన్ని తాము తప్పక సప్లయి చేయగలమని వాగ్దానం చేశారు. అంతేకాదు— ఈ యంత్రాన్ని ఖరీదు చేయడానికి పాకిస్తాన్ తన వచ్చే బడ్జెట్టులో నాలుగుకోట్ల డాలర్లను కేటాయించిందికూడా. అమెరికా వ్యతిరేకించినా, యంత్రాన్ని తాము ఫ్రాన్సునుంచి కొనితీరగలమని ప్రధాని బుట్టో ప్రకటించాడు.

వివాదాస్పదం కాని ఆయుధాల అమ్మకం

పాకిస్తాన్‌కు వివాదాస్పదంకాని ఆయుధాలను అమ్మడానికి అమెరికా నిశ్చయించిందన్న వార్తలు లోగడ వచ్చాయి. అయితే, మిసైల్స్, రాకెట్లు ఇతర ఆయుధసామగ్రిని మోసుకెళ్ళే ఈ ఎఫ్—7 ఫైటర్ బాంబర్‌ను వివాదాస్పదంకానిదని అనలేము.

1977 జనవరిలో అమెరికా అధ్యక్ష పదవిని స్వీకరించగానే తన ప్రభుత్వ ఆయుధాలఅమ్మకం విధానాన్ని కార్టర్ పరిశీలించాడు. ఈ విధానాన్ని పరిశీలించిన తర్వాత ఈ సందర్భంలో ఆయన అయిదుసూత్రాల కార్యక్రమాన్ని నిర్వచించాడు.

1. 1977 లో అమెరికా అమ్మిన ఆయుధాల మొత్తంకంటె 1978 లో ఆ మొత్తాన్ని తగ్గించాలి.

2. ఒక ప్రాంతంలో పోరాటశక్తి పెరగడానికి దోహదంచేసే రీతిగా అమెరికా తన ఆయుధాలను సప్లయి చేయజాలదు.

3. అమెరికా కేవలం ఎగుమతులకోసమే ఆయుధాలను ఉత్పత్తిచేయదు.

4. ముఖ్యమైన ఆయుధాలు, సైనిక సామగ్రి నిర్మాణానికి అమెరికా ఏ ఇతర దేశంతోను సమష్టి ఒప్పందం చేసుకోదు.

5. ఒక దేశం అమెరికా నుంచి కొని, ఆయుధాలను మూడవ దేశానికి పంపడానికి అమెరికా

అంతర్జాతీయరంగం

అంగీకరించదు. అయితే, ఈ సిద్ధాంతానికు అనేక మినహాయింపులు వున్నాయి "నాటో" సభ్యరాజ్యాలు, జపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లకు ఈ నిబంధనలు వర్తించవు.

ఇంకా ఇజ్రాయెల్, దక్షిణ కొరియా, తైవాన్‌లకు కూడా ఈ నిబంధనలు వర్తించవు.

పోతే, పాకిస్తాన్‌కు ఫైటర్ విమానాలను సప్లయిచేయరాదన్న కార్టర్ ప్రభుత్వ నిర్ణయం వల్ల ఇండియాతో స్నేహం అభివృద్ధికాగలదని కూడా అమెరికాలో భావించబడుతున్నది. ఎందువల్లనంటే, పాకిస్తాన్‌కు మారణాయుధాలను సరఫరా చేయరాదని ఇండియా మొదటి నుంచి కోరుతున్నది.

భవిష్యత్తులో....

అయితే, భవిష్యత్తులో అమెరికా ఆయుధాలు లేకుండా పాకిస్తాన్ వుండగలదని భావించడం పొరపాటు. పాకిస్తాన్‌ను అమెరికా నిర్లక్ష్యం చేయదు. అమెరికా ఆయుధాలు లేకుండా పాకిస్తాన్ వుండలేదు. పాకిస్తాన్‌కు ఆయుధాలను పూర్తిగా నిలిపివేస్తే, అది ఉభయ దేశాల మధ్య సంబంధాలను దెబ్బతీయవచ్చునని అమెరికా కొందరిభావం. "పాకిస్తాన్‌తో సంబంధాలను మేము ఎంతో విలువతో ఎరిగివున్నాం" అని అమెరికా విదేశాంగ మంత్రి సైరస్ వాన్స్ మొన్ననే ప్రకటించాడు.

1964 లో అమెరికాతో పరస్పర సహాయ ఒప్పందంచేసుకున్న రాజ్యాలలో పాకిస్తాన్ ఒకటి. అందువల్ల, "సైనికశక్తి సమానత్వ సిద్ధాంతం" దెబ్బ తింటుందని భావించితే, పాకిస్తాన్‌కు అమెరికా తిరిగి ఆయుధ సహాయం చేయవచ్చు.

చైనా పరిస్థితి

పాకిస్తాన్‌కు మరొక మిత్రరాజ్యమైన చైనా కూడా దానికి అయిన సహాయం చేస్తున్నది. అయితే, చైనా మిత్రరాజ్యాలు దానిపై ఇక ఎక్కువగా ఆధారపడడానికి వీలులేదు.

ఇప్పుడు పీకింగ్‌పై ఆయుధాల సప్లయిపై ఏ దేశం ఆధారపడి లేదు. ఎందువల్లనంటే. అది ఆయుధాలను విక్రయించబోవని చెబుతున్నది. రెండవది— ఇతర దేశాలకు విక్రయించడానికి దానివద్ద తగినన్ని ఆయుధాలులేవు. యూరప్, జపాన్‌ల నుంచి అధునాతన ఆయుధాలను, ఆయుధోత్పత్తి పరికరాలను కొనాలన్న అభిలాషను చైనా అధికారులు వ్యక్తం చేసినట్టు మే 4 వ తేదీన "వాషింగ్టన్ స్టార్" ప్రకటించింది.

అరువుబేరం వనికిరాని ఫ్రాన్స్

అలాగే ఫ్రాన్సునుంచి ఆయుధాలను కొనడం కూడా పాకిస్తాన్‌కు అంత మంచిదికాదు. ఎందువల్లనంటే. ఫ్రాన్స్‌కు అరువుబేరం పనికిరాదు. "డౌన్‌క్యాష్" లేదా పెట్రోలు సరఫరాచేసే దేశానికి దానికి బదులుగా ఆయుధాలను యిస్తుంది.

అందువల్ల, ఈ పరిస్థితులలో పాకిస్తాన్ ఆయుధాలకు అమెరికాపైనే ఆధారపడక తప్పదు.

ఆయుధాల బదిలీ విషయంలో ప్రెసిడెంట్ కార్టర్‌కు గట్టి అభిప్రాయాలే వున్నాయి. అయితే, ఈ విషయంలో ఆయన అంతిమనిర్ణయం వెంటనే అయిగక పోవచ్చు.

— శ్రీ హెచ్. ఎమ్. ఎల్. బేరి

1977 జూన్ 25 శనివారం	1977 జూన్ 26 ఆదివారం
శ్రీ పింగళనామ సంవత్సర అధిక ఆషాఢ శు॥ నవమి: రా॥ 11-18 వర్జ్యం: రా॥ 10-17 నుంచి 11-49 వరకు	శ్రీ పింగళనామ సంవత్సర అధిక ఆషాఢ శు॥ దశమి: రా॥ 9-18 చిత్త: మా॥ 1-38 వర్జ్యం: సా॥ 6-51 నుంచి 8-22 వరకు

చిత్రసీమ

శ్యామ్‌బెనిగల్, వాణిశ్రీల "అనసూయ"

శ్యామ్‌బెనిగల్ దర్శకత్వంలో రవిరాజ్ ఇంటర్నేషనల్ వారు ప్రస్తుతమంగా హిందీ, తెలుగు భాషలలో ఏకకాలంలో నిర్మించిన "అనసూయ" జులై ఆదివారంలో విడుదలకు ముస్తాంతవుతున్నది.

ఈ చిత్రంలో అనసూయ ఒక పనాతవపడుచు. నిష్ఠగా మడిగట్టుకుని, వంటా వార్పు చేసి దేవునికి నైవేద్యం పెట్టగాని వచ్చి గంగలో నీళ్ళు ముట్టదు. ప్రతాలు, పూజలు ఎంతో నియమంగా చేస్తూ, ఒంటరిగా కనుపిస్తుంది. భర్తను కూడా దరిచేరనివ్వదు. కాని, ఆమె భర్త ఈ ఎడబాటును భరించలేకపోతాడు. ఉప్పూ కారం తింటున్న అతడి శరీరం భార్య పొందును కోరుతుంది. భర్త పరిస్థితిని గమనించిన అనసూయ భర్తపట్ల కాదనలేక ఆయోమయ స్థితిలో పడుతుంది.

"అనసూయ"లో అనంతనాగ్, వాణిశ్రీ

శ్రీ స్పర్శకు దూరమైన అతడు ఆమెను కౌగిట్లోకి తీసుకొంటాడు. కాని, భర్తకు లొంగిపోతే అంతకాలం మరచి ఎంతో నిష్ఠగా ఆచరిస్తున్న వ్రతాలు బుగ్గిపాలౌతుందని భర్త కాదంటుంది.

భార్యచే తిరస్కరింపబడిన అతడు అవమానంతో భార్యకు దూరమౌతాడు. పతివ్రతకి మించిన దైవశక్తి లేదని గ్రహించిన అనసూయ వాస్తవికతలో కాలిపేస్తుంది.

అనసూయగా వాణిశ్రీ, ఆమె భర్తగా అనంతనాగ్ నటించిన ఈ చిత్రంలో రావుగోపాలరావు, స్మితాపాటిల్ మిగిలిన ముఖ్య కారాగణం.

ఈ చిత్రంలో అనేక ప్రత్యేకతలున్నాయి. మొదటిది. ఈ చిత్రంలో సంభాషణలు తక్కువ. కాన ప్రతకథ చిత్రంలో ఎక్కువగా కనిపిస్తుంది. రెండవది. ఇప్పటి వరకు ఎంతో గ్లామరు పాత్రలలో కనిపించిన వాణిశ్రీ పరికొత్త గెటప్‌లో ఈ చిత్రంలో కనిపిస్తుంది శ్యామ్ బెనెగల్ అన్నట్టు ఈ చిత్రంలో మనకు కనిపించేది వాణిశ్రీ కాదు. అనసూయ మాత్రమే! మూడవది. సంభాషణలు, గేయరచయితగా మువరిచితుడైన ఆరుద్ర ఈ చిత్రంలో శ్యామ్ బెనెగల్‌కి సహాయపడినా పనిచేశారు. ఒక పనాతన కుటుంబానికి దర్పణం "అనసూయ".

జన వాక్యం

చక్కెర కార్డుల పరిశీలన తీరు

విజయవాడ పట్టణంలో సంబంధారకార్డుల ఎన్యూమరేషన్ చేసే పనిని గ్రేయిన్ పర్చేజింగ్ ఆఫీసువారు చేపట్టారు. వారు కృష్ణలంక ప్రకాశం నగరంలోని మా ఇంటికి వచ్చి నమోదు చేసుకోలేదు.

విషయం తెలిసి మేము గ్రేయిన్ పర్చేజింగ్ ఆఫీసుకు గత నెల 31వ తేదీన వెళ్ళి విచారించగా, దరిభాస్తుకు త్రాసు ఇవ్వమని చెప్పారు. రెండు రోజులలో ఎన్యూమరేటర్లు వచ్చి వ్రాసుకుంటారని చెప్పారు. ఈ నెల పదవ తేదీ వరకు ఎవ్వరూరాలేదు. అలా జూన్ మరల ఆకార్యాలయానికి వెళ్ళగా మరొకదరిభాస్తును దైవ చేసిన కాగితం మీద వివరాలు పూర్తిచేసి ఇవ్వమన్నారు. వారి కోర్కె మేరకు మరలా పూర్తిచేసి ఇచ్చాను. రెండు రోజులలో ఎన్యూమరేటర్లని పంపుతామని మరల అన్నారు. కాని 16వ తేదీ వరకు ఎవ్వరూ రాలేదు.

తిరిగి వారి ఆఫీసుకు వెళ్ళగా ఈ నెల 20వ తేదీన తామే దరిభాస్తులను ముద్రిస్తున్నామని. ఆ రోజు వచ్చి పూర్తిచేసి ఇవ్వమనగా ఏమి సమాధానం ఇవ్వబడలేదు.

ఈ కార్డుల కొరకు ఎన్నిసార్లు ఆఫీసు చుట్టూ తిరిగాలి?

తెల్ల కాగితాల మీద, పైపు కాగితాల మీద దరిభాస్తులను ఇవ్వమని. ఇప్పుడు తాము ముద్రించే పారాలను పూర్తిచేసి ఇవ్వమనగం ఏమి సమాధానం వస్తుంది?

సక్రమంగా విధి నిర్వహణను జరపలేక పోగా ప్రజలను ఇలా తిప్పటం పెట్టడం సరికాదు.

వెంటనే దరిభాస్తు చేసిన వారికి విచారించి కార్డు కార్డులను ఇప్పించవలసిన కోరుతున్నాను.

డాక్టరు ప్రకాశరావు, కృష్ణాజిల్లా జనతా పార్టీ ఉపాధ్యక్షుడు.

తెలుగు టైప్ రైటింగ్ పరీక్షలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్యా బోర్డువారిచే మే, జూన్ నెలలలో జరుపబడిన తెలుగు టైపు రైటింగు పరీక్షల హస్తకృతిలో యివ్వబడినవి. ఇవి సరిపడని ప్రకారం అచ్చులో ఇవ్వవలసినట్టివి. ఇవి చేతితో వ్రాయబడే చాలా అక్షరములు. మాటలు ఆలోచించితేగాని పాల్గొనుట సులభం. పరీక్షలకు కోట్టి వేతలతోను, అవసరమైన అండర్ లైనులతోను సంతరితముగాను తప్పు స్పేసింగు లిచ్చుట వలనను విద్యార్థులు రంగారుపడిదాలా తప్పులు పైపు చేసి వున్నారు. కొన్ని పరిస్థితులలో కొందరు విద్యార్థులు పరీక్షలో పూర్తి చేసి వుండలేదు.

కావున సాంకేతిక కాలా విద్యా బోర్డు వారైనా ఈ విషయంలో తగిన తర్కతీసుకొని విద్యార్థులకు తగినంత పరిహారం సౌకర్యం కలిగించ వలసిందిగా కోరుతున్నాము.

ఇక ముందు జరగబోవు తెలుగు టైపు రైటింగు పరీక్షలలో స్పీడు పేపరులను అచ్చులో మాత్రమే యివ్వవలసినదిగా మా అసోసియేషన్ తీర్మానం ప్రకారం కోరుతున్నాము.

రాపాక సూర్యనారాయణమూర్తి, కార్యదర్శి తెలుగు కమర్షియల్ ఇన్‌స్టిట్యూట్స్ అసోసియేషన్.

ప్రొద్దుటూరులో పుస్తకాల కొరత

ప్రొద్దుటూరు దాదాపు 80 వేల జనాభా కలిగి నూర్లసంఖ్యలో స్కూళ్లు, హైస్కూళ్లు, కాలేజీలు వుండి, దాదాపు 10 పుస్తకాల షాపులుండి కూడా విద్యార్థులు వారి క్లాసు పెట్టు బుక్కులు దొరకక అవస్థ పడుతున్నారు.

ఈ పుస్తకములన్నీ ఆంధ్రప్రదేశ్ టెక్స్ట్ బుక్ రీటేల్ సేల్సు బుక్ డిపో, కడపనుంచి సప్లయి కావలసి వున్నది. ప్రభుత్వం వెంటనే తగు చర్య తీసుకొని పుస్తకాలు లభ్యమగునట్లు చూడవలసిందిగా కోరుతున్నాను.

వి. ఎస్. నారాయణ, ప్రొద్దుటూరు

ఉపాధ్యాయేతర సిబ్బందికి వేతనాలు

ఆంధ్రప్రదేశ్‌లోని యిరవై పాత కాలపు ఉపాధ్యాయేతర సిబ్బంది అవిరామ్యకృత సమస్యలను. వారి నూతన వేతనాలను. ఉపాధ్యాయులలోపాటు లోగడనుంచి అమలు జరపాలి వారికి ఇతరులతోపాటు అన్ని సౌకర్యాలను వెంటనే కలిగించాలి.

విద్యాశాఖ వారు వెంటనే తగిన చర్యలు గైకొని ఉపాధ్యాయేతర సిబ్బంది న్యాయమైన కోర్కెలను పరిష్కరించవలసినదిగా కోరుతున్నాను.

బంపని కామేశ్వరరావు, ఉపాధ్యక్షుడు, గుంటూరు జిల్లా శాఖ, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్

వార్తలలో వ్యక్తులు

ఒరిస్సా ముఖ్యమంత్రి

శ్రీ నీలమణి రౌత్రాయ్

ఒరిస్సా ముఖ్యమంత్రిగా ఎన్నికైన శ్రీ నీలమణి రౌత్రాయ్ తన వన్నెండవ ఏటనే 1932లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు అరెస్టు అయిన విప్లవవాది. విద్యార్థిగా వుండగానే స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నందుకు ఆయన అనేకపార్లు జెయిలుకు వెళ్ళారు.

బెనారస్ యూనివర్సిటి నుంచి రాజకీయ శాస్త్రంలో పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీ తీసుకున్న శ్రీ రౌత్రాయ్ "క్విట్ ఇండియా" ఉద్యమంలో పాల్గొన్నందుకు యు. పి. ప్రభుత్వం జైలులో పెట్టింది. తరువాత, కలకత్తా యూనివర్సిటి నుంచి "లా" డిగ్రీ తీసుకున్న శ్రీ రౌత్రాయ్‌లోని సామర్థ్యాన్ని గుర్తించి, డాక్టర్ హరేకృష్ణ మెహతాజీ ఆయనను 1946 లో ఒరిస్సా అసెంబ్లీకి పోటీ చేయించారు. 1949 లో శ్రీ రౌత్రాయ్ ఒరిస్సా కాంగ్రెసు అధ్యక్షుడైనారు. అప్పటికి ఆయన వయస్సు 29 సంవత్సరాలు మాత్రమే. బహుశా అప్పటికీ ఇప్పటికీ అంత చిన్నవయస్సులో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవిని నిర్వహించిన కాంగ్రెసువాది ఆయన ఒక్కరేనేమో!

ఆ తరువాత ఆయన రాష్ట్ర అసెంబ్లీకి మూడుపార్లు వరుసగా ఎన్నిక అయినా, 1967 లో ఓటమి చెందడం తిరిగి 1971 లో గెలవడం జరిగింది.

1974 లో అసెంబ్లీ ఎన్నికలలో తిరిగి ఓడిపోయినా, మొన్నటి ఎన్నికలలో ఆయన తిరిగి ఒరిస్సా అసెంబ్లీకి ఎన్నికైనారు.

మంత్రిగా దాలాకాలం పనిచేసిన అనుభవం ఆయనకు వుంది. 1962—1967 సంవత్సరాల మధ్య ఆయన రాష్ట్ర మంత్రివర్గంలో సభ్యుడు. 1965—67 మధ్య ఆయన ముఖ్యమంత్రిగా వున్న శ్రీ బిజూ పట్నాయక్ మంత్రిగా చేసినవి శాఖ అంటూ లేదని చెప్పవచ్చు.

1970 లో ఆయన శ్రీ బిజూ పట్నాయక్‌తో కలిసి, కాంగ్రెసు నుంచి బైటికి వచ్చి, ఉత్కళ్ కాంగ్రెసు పార్టీని ఏర్పాటు చేశారు. మధ్యలో కొంత కాలం శ్రీ విశ్వనాథ్ దాస్ మిశ్రమ మంత్రివర్గంలో హోం మంత్రిగావున్న శ్రీ రౌత్రాయ్ తిరిగి కాంగ్రెసులో చేరి, ఆ తరువాత నందిని సత్పతి మంత్రివర్గంలో సభ్యుడుగా వున్నారు.

అయితే, ఎప్పుడూ తిరుగుబాటుచేసే తత్వం గల శ్రీ రౌత్రాయ్ ముఖ్యమంత్రి విరంకుశాధికారాన్ని చెలాయిస్తున్నారన్న అరోపణతో కాంగ్రెసు నుంచి తిరిగి వైదొలగారు. ఆ తరువాత ఆయన భారతీయ లోక్‌దళ్‌లో చేరారు. ఇది మొన్న జనతాపార్టీలో చేరింది.

ఎప్పుడూ ఏదో అసంతృప్తితో ఎవరిపైనో ఒకరిపైన ధ్వజమెత్తడమే అలవాటుగల శ్రీ రౌత్రాయ్ ఇప్పుడు జనతా ముఖ్యమంత్రి అయినందువల్ల ఇక ఎవరిపైన ధ్వజమెత్తుతారో చూడాలి.

శ్రీ రౌత్రాయ్ వయస్సు 57 సంవత్సరాలు.

—తుర్లపాటి

'ప్రతి జిల్లాలో విద్యుదీకరణ నిమిత్తం 50 లక్షలు కేటాయించాలి'

అసెంబ్లీలో శ్రీ కుడిపూడి ప్రభాకరరావు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24— బడ్జెట్‌పై మొన్న మూడవరోజుచర్చలలో శ్రీ పిడూరి సుబ్బారెడ్డి (కాంగ్రెసు) ప్రసంగిస్తూ, రోడ్డు రిపేరుపనులకు కేటాయించిన ఎనిమిది కోట్ల రూపాయలు ఎలతమాత్రం చాలదని మరో 2 3 కోట్ల రూపాయలు కేటాయించవలసిన అవసరం వుందని శాసనసభలో అన్నారు. లోగడ వేసిన రోడ్లు భారీ వాహనాలు నడిచడానికి వీలులేకున్నవని. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని నివారించి చేయాలని అన్నాడు.

శ్రీశైలం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయడానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కేటాయించిన నిధుల మంచి కొన్నింటిని ఇవ్వాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (కాంగ్రెస్) మాట్లాడుతూ గోదావరి బరాజ్ పనులు సక్రమంగా జరుగుతున్నాయో, లేదో చూడడానికి వాటిలో జరిగేపొరపాట్లను సవరించడానికి అనధికారుల కమిటీ వేయాలని కోరారు. ప్రతి జిల్లాలో విద్యుదీకరణ నిమిత్తం 50 లక్షల రూపాయలను కేటాయించాలని కూడా ఆయన సూచించారు.

శ్రీ పలాలుద్దీన్ మాట్లాడుతూ: నగరంలో ముదుగు పారుదల సౌకర్యం, మంచినీటి సౌకర్యం సరిగా లేక ప్రజలు ఇబ్బందిపడుతున్నట్టు తెలిపారు. కేవలం అయిదు వేల రూపాయలు లంచం ఇస్తే డాక్టర్లు బదిలీలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

శ్రీమతి జె ఈశ్వరీబాయి (రిపబ్లికన్) ప్రసంగిస్తూ, కాంగ్రెసు పాలనలో దినదినం పేదవాడు మరీ పేదవాడుగా, ధనవంతుడు ఇంకా ధనవంతుడుగా అవుతున్నారన్నారు. నగరంలో దొంగతనాలు, హత్యలు రోజు ప్రమాదాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయన్నారు. నగరంలో బాలికలు బదుపుకోవడానికి సరిగా సౌకర్యాలు లేవని కూడా ఆమె అన్నారు.

శ్రీ విశ్వంభరరావు వెంకటరత్నం (జనతా) ప్రసంగిస్తూ, ఆరోగ్య, వైద్య శాఖలో, విద్యా శాఖలో సహకార శాఖలో జరుగుతున్న అక్రమాలను విచారించడానికి హౌస్ కమిటి వేయాలని సూచించాడు.

శ్రీ సంజయ్‌గాంధీ వచ్చిన సందర్భంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 900 వాహనాలు వారికి ఇచ్చారు. తీరా లెక్కలు చూస్తే అవి ఇచ్చినందువల్ల ఒక్క పైసా రాలేదు. అందులో సంస్థ అధ్యక్షుడికి, ముఖ్యమంత్రికి మధ్య లాలూచీ కనిపిస్తున్న దృష్ట్యా ఒక కమిషన్ వేయాలని ఆయన డిమాండు చేశారు. తిరుపతి దేవస్థానంలో బంగారం అమ్మకం. మార్కెటింగు వ్యవహారం, ఇత్యాదులపై కూడా కమిటీలు వేయాలని ఆయన కోరారు.

శ్రీ విజయ శేఖరమణి (జనతా) శ్రీ పి. శ్రీరామమూర్తి (కాంగ్రెసు) శ్రీ ఏం నారాయణ రావు (కాంగ్రెసు) శ్రీమతి కె. పంగి తాయారమ్మ (కాంగ్రెసు) ప్రసంగించిన అనంతరం వరి దాయిదా పడింది.

"రాజకీయ నాయకులందరిపైన దర్యాప్తుకు విచారణ సంఘాలు"

—కౌన్సిల్‌లో శ్రీ పి. వెంకట్రావ్ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 24—1974 నుంచి పదవులలో వున్న దేశంలోని రాజకీయ నాయకులందరిపైనా దర్యాప్తు జరపడానికి వీలుగా విచారణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని శ్రీ పాలడుగు వెంకటరావు (కాం) పిన్న శాసనమండలిలో కోరారు.

ఏదోఒక రాష్ట్రప్రభుత్వాన్ని పట్టుకొని అమానుషకృత్యాలకు పాల్పడిందనే ఆరోపణపై విచారణ సంఘాలను నియమిస్తే దాదాపుల ప్రస్తుతం కేంద్రంలో ఉన్నవారవరులో వున్న అనేకమంది నాయకులు గతంలో ఎన్నో హింసాకాండలకు బాధ్యులని అయిన విమర్శించాడు.

రాష్ట్ర బడ్జెట్‌పై జరిగిన నాల్గవరోజు చర్చలో పాల్గొంటూ శ్రీ వెంకటరావు కేంద్రప్రభుత్వాన్ని, కేంద్ర బడ్జెట్‌ను తీవ్రంగా విమర్శించాడు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఒక ప్రభుత్వం మారి మరొక ప్రభుత్వానికి అధికారాన్ని అప్పగించినవుడే దిగిపోయిన ప్రభుత్వాన్ని పేరాడడం ప్రజా

తాత్కాలిక ఉద్యోగుల రక్షణకు ఆందోళన

—నాన్-గెజిటెడ్ సంఘం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 23— రాష్ట్ర పబ్లిక్ సర్వీసుకమిషన్ అభ్యర్థులవల్ల 9000 మంది తాత్కాలిక ఉద్యోగులకు ఉద్యోగం పోకుండా చూడాలని, అవసరమైతే ఆందోళన జరపాలని నాన్-గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర మండలి నిర్ణయించింది.

ఇటీవల నిజామాబాద్‌లో రాష్ట్రమండలి సమావేశమై ఉద్యోగులకు సంబంధించిన అనేక అంశాలను చర్చించడం జరిగిందని, ఉద్యోగుల సంఘానికి నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శ్రీ ఆర్. శ్రీనివాసరావు గత రాత్రి పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

పత్రికా గోష్ఠికి నూతన కార్యవర్గ సభ్యులతోపాటు సంఘం గౌరవాధ్యక్షుడు, శాసన సభ్యుడు శ్రీ పి. శ్రీరాములు కూడా హాజరయ్యారు.

50 వేల జనాభా వున్నచోట అయిదు శాతం, రెండు లక్షలకుపైన జనాభావున్న పట్టణాలలో 15 శాతం ఇంటి అద్దె అలవెన్సు ఇవ్వాలని, పదవీ విరమణ కొరకు కింద పదిచేల రూపాయల గ్రాంటు ప్రభుత్వ ఉద్యోగులందరికి లోనన్ ఇవ్వాలనికూడా కోరుతూ తీర్మానించారు.

రాష్ట్ర ఎన్. జి. వో. నూతన కార్యవర్గం

ఈ క్రిందివారు నూతన కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అధ్యక్షుడుగా శ్రీ ఆర్. శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ అధ్యక్షుడుగా శ్రీ వి. వసంతరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ జి.వి.జి. కృష్ణం రాజు, శ్రీ జి.ఎం. కోటీశ్వరరావు, శ్రీ ఎం. వెంకటేశ్వరరావు. ప్రధాన కార్యదర్శిగా శ్రీ జి. రామమూర్తి, కోశాధికారిగా శ్రీ వై. ఎస్. ఎస్. మూర్తి, కార్యదర్శులుగా శ్రీ ఎం. ఆర్. బేగ్, శ్రీ టి. రమణయ్య, శ్రీ ఎం. సూర్యారావులు ఎన్నికైనారు.

సిమెంటు కొరత

జులై నుంచి వుండదని కౌన్సిలిలో మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 23— జులై నెల నుంచి సిమెంటు కొరత వుండదని, విని యోగదారులకు సులభంగా లభ్యమవుతుందని ముఖ్యమంత్రి తరపున మధ్యతరిహోటిపాడుచు కాబినెట్ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి వాయిదా వేసిన శాసనమండలిలో తెలియజేశారు.

గ్రామీణ ప్రాంతాలలో సిమెంటు కొరత గురించి, బ్లాక్‌మార్కెటులో అధిక ధరలో అమ్ముతున్న విషయంపై శ్రీ కె. రోశయ్య (కాం), శ్రీ ఎ. చెంగల్‌రెడ్డి(కాం) ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానంపై సమాధానమిస్తూ మంత్రి ఈ విషయం తెలిపారు.

90 శాతం విద్యుత్శక్తి రాష్ట్రంలోని సిమెంటు కర్మాగారాలకు సరఫరాచేసి, రాష్ట్రంలో సిమెంటు కొరతను మెరుగుపరచడానికి కేంద్రాన్ని సంప్రదించినట్టు కేంద్రం అంగీకరించినట్టు ఆయనచెప్పారు. దానివల్ల 33 600 మెట్రిక్ టన్నుల సిమెంటు అదనంగా ఉత్పత్తి అవుతుందని, దానిని రాష్ట్రంలోని అవసరాలకు వినియోగించుకోవచ్చునని మంత్రి తెలిపారు. ఇందులో 25 800 టన్నులను ప్రత్యేకంగా జిల్లాలకు కేటాయించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.

మార్కెటులో నేరుగా అమ్మకానికి స్టాకిస్టులకు ఎక్కువ సిమెంటును విడుదల చేసేందుకు తర్వాత తీసుకొంటున్నట్టు మంత్రి తెలిపారు.

రైతు సహకార సంఘాల ఎంప్రతింపులో వుండవని, కమిటీలను వాటి నియమావళి సమసరించి పునర్నిర్మించగలమని తమిళనాడు సంఘటన రైతుబోర్డు తామే ఇచ్చినట్టు మంత్రి వార్త.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా శ్రీ జ్యోతిబసుచే ప్రమాణస్వీకారం చేయిస్తున్న గవర్నర్ శ్రీ ఏ. ఎల్. డియాస్

కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక స్థితి పునరుజ్జీవనం, నిరుద్యోగ నిర్మూలన, ధరల అదుపునకు చర్యలు

—రాజ్యసభలో ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 23— జనతా ప్రభుత్వం ప్రతిపాదించిన 1977-78 సంవత్సరపు కేంద్ర బడ్జెట్ దేశంలో కుంటుపడిన ఆర్థిక వ్యవస్థను పునరుజ్జీవింపచేయటానికి, ధరల పెరుగుదలను అరికట్టటానికి క్రమేణ్ణండమైన గ్రామీణ నిరుద్యోగ సమస్య పరిష్కరించటానికి, వ్యవసాయోత్పత్తి విశేషంగా అభివృద్ధిచేయటానికి వుద్దేశించినట్టు ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు రాజ్యసభలో వివరించారు.

రాజ్యసభలో కేంద్ర బడ్జెటుపై జరుగుతున్న చర్చలో ప్రధాని శ్రీ దేశాయ్ జోక్యం చేసుకుని ప్రసంగిస్తూ ఇప్పుడు జనతా ప్రభుత్వం తీసుకొంటున్న "కర్కశ వల్ల మంచిరోజులు రాబోతున్నాయి. అని పేర్కొన్నారు.

Pay: Rs. 650–30–740–35–880–EB–40–960. Age: Not exceeding 35 yrs. EQ: (i) Deg or eqv Dip in Fine/Commrcl Art with specialisation in Interior Decoration & Display. *Or* Deg with trg in Interior Decoration & Display. (ii) About 1 yr teaching and/or professional exp in Interior Decoration & Display.

CLOSING DATE FOR RECEIPT OF APPLICATIONS FOR THE ABOVE POSTS IN UPSC OFFICE: 25.7.1977 (8.8.1977 for candidates abroad, Andaman & Nicobar Islands & Lakshadweep).

★ For application forms, write Secretary, Union Public Service Commission, New Delhi–110011 with unstamped self–addressed envelope (23X10cm) giving name of post, item & Advt No. *Application forms can also be obtained across the counter from (a) University Employment Bureaux, (b) Secretaries, State Public Service Commissions, (c) Officers of Union Territories of Andaman & Nicobar Islands, Port Blair, Govt. of Mizoram, Aizawl, Govt. of Pondicherry, Pondicherry, Govt. of Goa, Daman & Diu, Panaji, Asstt. Employment Officer, Lakshadweep, Kavaratti, Arunachal Pradesh Administration, Itanagar and (d) Station Directors, All India Radio, Simla, Leh, Port Blair, Kohima, Imphal, Agartala, Aizawl, Passighat, Tezu, Tawang, Silchar, Jeypore, Panaji, Gauhati & Calicut. These are also available at the Reception Counter of the U.P.S.C.*

★ Candidates belonging to Scheduled Castes/Scheduled Tribes communities may also ask for form of Caste Certificate along with their request for application forms.

★ Age on 25.7.1977 (age concession for displaced persons, SC, ST & Govt. servants unless stated otherwise).

★ Qualifications relaxable for the above posts at Commission's discretion.

★ Higher initial pay *may be given according to* qualifications.

★ Fee in Indian Postal Orders for Rs. 8 (Rs. 2 for SC & ST) to be enclosed with application duly filled in. Candidate abroad pay fee to Indian Embassy and forward the receipt issued by the Embassy along with the application. The fee should in no case be enclosed with request for application forms.

ABBREVIATIONS: SC—Scheduled Castes; ST—Scheduled Tribes; RESVD—Reserved; EQ—Essential Qualification

COMBINED DEFENCE SERVICES EXAMINATION, NOVEMBER, 1977

TO BE HELD FROM 8TH NOVEMBER, 1977

Notified on: 14th May, 1977.

Details and forms for the above examination obtainable from Secretary on payment of Rs. 2/– either by M.O. or by Crossed Indian Postal Orders payable to Secretary, UPSC at New Delhi General Post Office or on cash payment at UPSC counter. Requests for supply of application forms *by post* must reach the office of the Commission before 27th June, 1977. However, the forms may be had personally from the counter in the office of the Commission up to the 4th July, 1977. Forms also obtainable free from Army and Naval authorities.

Closing date: 4th July, 1977 (18th July, 1977 for candidates abroad).

davp 560 (13)/77

గ్రామ పంచాయతీ కార్యాలయము, మిర్యాలగూడ

టెండరు నోటీసు

ఆర్. ఓ. సి. నెం. ఎ/214/ఎ.మ./77 తేది 16.6.1977

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ తాలూకా. మిర్యాలగూడ గ్రామ పంచాయతీ ఏరియాలో ఈ దిగువ చూపబడిన పనులకు కార్యనిర్వహణ అధికారిగారు రిజిస్టరు కంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లను తేది 4_7_1977 సా॥ 4_00 గంటలకు తీసుకొనబడును. మరియు అదేరోజు

మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధిలో మందకొడితనం

పరిషత్తు సలహాసంఘం సమావేశంలో వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మహబూబ్‌నగర్, జూన్ 24- ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తు సలహా సంఘం రెండవ సమావేశం ఇక్కడికి 64 కిలోమీటర్ల దూరాన నారాయణపేటలో జరిగినది.

రాష్ట్ర హరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఏ. మహేంద్రనాథ్ అధ్యక్షతవహించారు. ఆంధ్ర శాఖ మంత్రి మహమ్మద్ ఇబ్రాహీం జరీ అన్సారీ పాల్గొన్నారు.

జిల్లా అనావృష్టి ప్రాంతం అభివృద్ధి అధికారి శ్రీ మనోజ్ భారతి ప్రసంగిస్తూ అనావృష్టి ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలను అమలుపరచడంలో ఈ జిల్లా రాష్ట్రంలోనికెల్లా మొత్తం దేశంలోనే ప్రథమ స్థానాన్ని సంపాదించినవని పేర్కొన్నారు.

విడుదు ఈ కార్యక్రమం క్రింద 174 లక్షల రూపాయలు ఖర్చుచేశారని ఆయన తెలిపారు. 2,800 బావులను త్రవ్వించడంవలనని పథకం వుండగా 1950 బావులకు మాత్రమే బ్యాంకుల నుంచి ధన సహాయం లభించిందని. వీటిలో 1470 బావులను మాత్రమే పూర్తి చేశారని ఆయన తెలిపారు.

ఆరు సూత్రాల పథకం కింద దిగువు బావుల త్రవ్వకాలను ఇంతవరకు ఎందుకని ప్రారంభించలేదో వివరిస్తూ వివేచనను సమర్పించవలసినదిగా సభ్యులు కోరారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తమ వివేదికలో 1974-75 నుంచి 10.9 లక్షలు ఖర్చుపెట్టినా ఇంకా 13 లక్షల రూపాయలు ఖర్చుకాక మిగిలిపోయినట్లు తెలిపారని, జిల్లాలో చిన్న చిన్న క్షేత్ర పిటి పథకాలను కూడా ఇంతవరకు ఎలా చేపట్టలేదో కూడా తెలియచేయాలని సభ్యులు కోరారు.

47 చిన్నతరహా నుంచిపిటి పథకాలలో ఒక్కటి కూడా పూర్తికాలేదని. ఈ పథకం కింద ఇంకా 15 లక్షల రూపాయలు స్వల్ప కాలంలో ఖర్చుచేయక మిగిలిపోయాయని వారు తెలిపారు.

చిన్నతరహా పిటి వనరుల కింద 190 చెరువుల మరమ్మతులను చేపట్టగా 65 మాత్రమే పూర్తయాయి.

కార్యక్రమంలో సర్వశ్రీ పాగా పుల్లారెడ్డి, రాజాసోంధూపాలి, రామచంద్రరావు, కళ్యాణి, నందారం వెంకటయ్య ఎం. ఎల్. ఎ. ఎ. సర్వప్ప ప్రభృతులు పాల్గొన్నారు.

సర్పంచ్ హత్య కేసులో ఐదుగురికి జైలు శిక్షలు

మహబూబ్‌నగర్, జూన్ 24-గద్వాల తాలూకా పెద్దధన్వాడ నందాయతీ సర్పంచ్ శ్రీ నాగయ్య హత్యకేసులో నిందితులుగా పేర్కొన్న కొండా పెద్ద జేమ్స్‌కు జిల్లా సెషన్ జడ్జి శ్రీ రమీజారీ రహమాన్ 302 ఆర్. డబ్ల్యు. 34 ఐ.పి.సి. కింద మొన్న యావజ్జీవ కారాగారవాస శిక్ష విధించారు.

ఇదే కేసులో మరొక నేరానికి అతనికి రెండేళ్ళ కఠిన జైలుశిక్షకూడా విధించారు.

భాస్కర్, కొండా వినకేమ్స్, హనుమంతు, రత్నం అనే నిందితులకు ఏడాది కఠినజైలు శిక్షను విధించారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం 1976 మే నెల 28వ తేదీ ఉదయం 8.30 గంటలకు నిందితులు పెద్ద ధన్వాడలో శ్రీ నాగయ్యమీదకు కొందరు గుంపుగూడి, కర్రల వంటి ఆయుధాలతో దాడిచేసి ఆయనను హత్యచేశారట.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ సమాద్‌అలీ పాల్గొని వాదించారు.

అనుబంధము

AAU-1132 (డీసెల్డ్) మరియు 1129 (పెట్రోల్) నెంబర్లు కలిగి, వర్కింగ్ కండిషన్‌లో వున్న రెండు విస్పాన్ ట్రక్కులు మరియు కొత్త డీసెలు ఇంజను 14 అమ్మకమునకు లభించును.

హైదరాబాద్. లాల్‌బహదూర్ స్టేడియంలో 5-7-1977 తేదీ ఉదయం గం॥ 11.00 ల నుంచి సా॥ గం. 4.00 ల మధ్య ప్రక్కులు, ఇంజను పరిశీలించుకొనవచ్చును. కొటేషన్లు సీలువేసిన కవర్లలో పెట్టి సెక్రటరీ, ఆం. ప్ర. స్పోర్ట్స్ కౌన్సిల్, లాల్‌బహదూర్ స్టేడియం, హైదరాబాద్ వారికి 7-7-1977 తేదీ నాటికి లేదా అలాగు చేరునట్లు పంపాలి.

రేండు ప్రక్కులు మరియు డీసెల్ ఇంజను బహిరంగ వేలము హైదరాబాద్, లాల్‌బహదూర్ స్టేడియంలో 16-7-1977 తేదీ ఉ॥ గం. 11.00 లకు జరుగును.

విస్తృత దరఖాస్తు పారములు మరియు జాతీయ క్రీడా అమ్మకము యొక్క వివరాలు మరియు షరతులు కొరకు రు 5/- లు కట్టి పంపి స్పోర్ట్స్ కౌన్సిల్ యొక్క కార్యాలయము నుండి పొందవచ్చును.

వర్గీకృత ప్రకటనలు

EDUCATIONAL

రేడియో అండ్ టెలివిజన్ కోర్సు

3 సంవత్సరములు టెలివిజన్ మరియు రేడియో కోర్సువకు 10వతరగతి లేక సమానమైన అర్హతలుగల ఫ్రీ పుడమ అభ్యర్థులు నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ సంస్థ విద్యార్థులు నుండి టెలివిజన్ కోర్సు పూర్తి ప్రాక్టికల్ పనులతో ప్రారంభించబడుచున్నది.

35 పైసల స్టాంపు లు అంటించిన 9"x4" సైజు కవరుపై పంపి ప్రాస్పెక్టస్ పొందవచ్చును.

సెక్రటరీ, బహదూర్ ఎలెక్ట్రానిక్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్, సూపరుబజారు ఎదుట, నందరు రోడ్డు, విజయవాడ-2.

కోర్టు నోటీసు

In the court of the Pr, Dt Munsif, Eluru

O. P. 5/77.

In the matter of Succession Certificate to the assets of Late Yelisetti Jagannayakulu garu, Cherbolu

Petitioner :- యెలిశెట్టి చిన నాగ అన్నపూర్ణాదేవి.

ఇందుమూలముగా అందరకు తెలియ పరచేదేమనగా పిటిషనరు భర్తగారైన లేటు శ్రీ యెలిశెట్టి జగన్నాయకులు గారి పేరున కాడెపల్లి గూడెంలోని State Bank of India T. P. Gudem T. D. No. 721804 డిపోజిట్ డిపో 6. డిపో 10 నెంబర్ల బాబతు రు 19556-14 పైసలున్నూ, చేబ్రోలులో Post Office పొదుపు మొత్తమున్నూ T. P. Gudem Dt. Munsif Court O.S. 387/74 డిక్రీ రాబట్టి శేషించిన మొత్తములను, వీరి వారసులు జగన్నాయకులుగారు విప్పుంతుగారి. Intestate గాను. 19-5-75 న ఏలూరు కాలముచేయగా అయన భార్యయున్నూ ముఖ్య పిన్నిహితవారసురాలైన పిటిషనరు పరదు సొమ్ముల రాబట్టుకొనుటకు పై పిటిషనువల్ల Succession Certificate ఇప్పించమని కోరుతూ దాఖలు చేసిన O. P. 9/77 ది. 8-7-77 కు నోటీసు వాయిదా అయి వున్న దనిన్ని అందుపైన ఎవరికైన అడ్డేణలు ఉన్నయెడల సదరు కోర్టువారి ఎదుట ది. 8-7-77 వ తేదీన ఉదయం 11.00 గంటలకు హాజరై మనవి చేసుకోవలసిన దనిన్ని అలా జరిగినచో పక్షములో అక్షేపణలు ఎవరికిన్ని లేవని ఎంచబడి పిటిషను ఏకపక్షముగా ఆర్డరులు ఇవ్వబడునని తెలియజేయడమైనది

ఏలూరు S. S. Somavajulu,
20-6-77 Advocat for Petitionr

అధ్యాపకేతర సిబ్బంది సమ్మెవల్ల అడ్మిషన్లకు అంతరాయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 24—అధ్యాపకేతర సిబ్బంది సమ్మె కారణంగా కృష్ణాజిల్లాలోని పెద్ద ఎయిడెడ్ కళాశాలలో అడ్మిషన్లకు అంతరాయం కలిగింది. అడ్మిషన్ల సమయం కావడంతో అప్లికేషన్లు ఇవ్వడం, తీసుకోవడం, టి. సి. లు ఇవ్వడం వంటి పనులకు అంతరాయం కలిగింది.

ఇలావుండగా నేడు మూడవరోజుకూడా విజయవాడ, గుడివాడ, బందరు, జగ్గయ్యపేట, నందిగామ, సూర్యాపేటకు తదితర పట్టణాలలో సిబ్బంది సమ్మె కొనసాగింది. సమ్మెతోపాటు నిరాహారదీక్షలు కూడా కొనసాగుతున్నాయి.

అధ్యాపకుల మద్దతు

విజయవాడ కాకతీయ వర్తక భావనారాయణ కళాశాల అధ్యాపకులు ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. సుందరం అధ్యక్షతన సమావేశమై అధ్యాపకేతర సిబ్బంది సమ్మెకు మద్దతు ప్రకటించారు. వారి కోర్కెల పరిష్కారానికై ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకోవాలని సమావేశంలో విజ్ఞప్తిచేశారు.

వెల్లూరు జిల్లాలో నాన్ టీచింగ్ ఉద్యోగుల రిలే దీక్షలు

నెల్లూరు, జూన్ 24—నెల్లూరుజిల్లాలో ఎయిడెడ్ వెంకటగిరి స్కూళ్ళకు చెందిన ఉపాధ్యాయేతర ఉద్యోగుల సంఘంలో సభ్యులుగా వున్న 125 మంది జిల్లాలోని 8 కేంద్రాలలో వాయుదేవం, వెంకటగిరి, కావలి, చాకలకొండ(ఉదయగిరిశాఖలూ కా), గూడూరు, ఇందుకూరుపేట, నెల్లూరులలో తమ న్యాయమైన కోర్కెలు ప్రజలు, ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడానికి వేటి నుంచి రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారు.

నెల్లూరు పట్టణంలోని ఎయిడెడ్ స్కూళ్లు వి.ఆర్.వి. హైస్కూలు, వెయింట్ ఏంజిల్స్ హైస్కూలు, వి.వి.ఎం. హైస్కూలు, లేదా సంస్కృత పాఠశాల, శ్రీ కస్తూరిదేవి గరర్ల్స్ హైస్కూలు, ఎ.వి.ఎం. గరర్ల్స్ హైస్కూళ్ళకు చెందిన ఉపాధ్యాయేతర సిబ్బంది సభ్యులు రిలే నిరాహారదీక్షలలో చురుకుగా పాల్గొంటున్నారు.

సంఘ అధ్యక్షులు శ్రీ జి. మదనగోపాల్ నిన్న ఇక్కడి పత్రికలతో మాట్లాడుతూ గత సాధారణ సమ్మె జయప్రదమైనట్లు తెలియచేశారు.

కావలి వి. జి. సెంటర్ విద్యోదయ బాలబాలికల ఉన్నత పాఠశాల ఎ. టి. ఎం. జూనియర్ కాలేజి, హైస్కూళ్ళకు చెందిన ఉపాధ్యాయేతర ఉద్యోగులు గతబుధవారం నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

అన్ని విద్యాసంస్థలలోని ఉద్యోగులు సమ్మె జయప్రదమైనదన్నారు. కావలిలోని అన్ని విద్యాసంస్థలలోని ఉపాధ్యాయేతర ఉద్యోగులు జవహర్‌భారతి ప్రవేశద్వారం వరకు పెద్దఎత్తున ఊరేగింపు జరిపారు.

తరువాత జరిగిన సభలో సంఘ నేతలు శ్రీ పెళ్ళకూరు గోపాలకృష్ణ మాట్లాడారు. తమ కోర్కెల సాధనకొరకు సంఘటితంగా కాలాన్ని ఉపాధ్యాయేతర ఉద్యోగులకు విజ్ఞప్తిచేశారు.

సభలో జవహర్ భారతి మేనేజరు శ్రీ రామమూర్తి కూడా మాట్లాడారు.

శ్రీ కె. రాధాకృష్ణయ్య

హైదరాబాద్, జూన్ 24— రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభకు కాకినాడ అధ్యక్షులుగా అనంతపురం జిల్లాకు చెందిన శ్రీ కె. రాధాకృష్ణయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఉపాధ్యక్షులు శ్రీ వీరవెల్లి నరసింహారావు అధ్యక్షతన ఇటీవల కార్యవర్గం హైదరాబాద్‌లో సమావేశమై నూతన అధ్యక్షులను ఎన్నుకున్నది.

గత రెండు సంవత్సరాలుగా అధ్యక్ష పదవిని నిర్వహించిన శాసనమండలి సభ్యుడు శ్రీ కె. రోశయ్య చేసిన సేవలకు కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది.

నరసరావుపేట రోటరీ క్లబ్ సేవలు

శ్రీ పాయ్ ప్రశంస

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసరావుపేట, జూన్ 24 — స్థానిక హార్డ్వే బాలికోన్నత పాఠశాల ఆవరణంలో శ్రీ టి. వెంకటేశ్వరరావు, శ్రీ వి. సుబ్బయ్య నాయుడు నిరాశంతో రోటరీ క్లబ్ వారు నిర్మించిన మంచినీటి రిజర్వాయర్‌కు ఆంధ్రప్రదేశ్ ల్యాండు రెవిన్యూ కమిషనరు శ్రీ ఎం ఆర్. పాయ్ మొన్న ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీ తోటకూరి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

శ్రీ పాయ్ రోటరీ క్లబ్‌వారి సేవలను ప్రశంసిస్తూ పాఠశాల విద్యార్థులకు రక్షిత మంచినీటి సరఫరా ఏర్పాటుచేయడం అభినందనీయమని, అన్ని పాఠశాలల విద్యార్థులకు ఇట్టి ఈ పౌకర్యాన్ని కలిగించవలసిన అన్నారు.

క్లబ్ కార్యదర్శి శ్రీ వి. రవీంద్రనాథ్ నివేదికను చదివారు. శ్రీ కె. రాయయ్య, శ్రీ బావిలాల గోపాలకృష్ణయ్య ముగిసినవి కమిషనరు శ్రీ పి. శివశంకర్ వద్ద లో ప్రసంగిస్తూ పట్టణంలో రోటరీవారు నిర్వహించిన సేవా కార్యక్రమాలను, కమ్యూనిటీ ప్రాజెక్టులను అభినందించారు.

పొన్నూరు రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీ బలవంతరావు అభినందనలను తెలిపారు.

గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ మోహన్ కందా ప్రసంగిస్తూ జిల్లాలోని రోటరీ లయన్సు సభ్యుల సమావేశం ఏర్పాటుచేసి వారి సహకారంతో జిల్లాలో సేవా కార్యక్రమాలను, కమ్యూనిటీ ప్రాజెక్టులను అమలుపరచాలని ఆలోచిస్తున్నామన్నారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి జి. ప్రభావతి అభినందనలు తెలిపారు. శ్రీ కె. రాజేంద్రప్రసాద్ వందన సమర్పణ చేశారు.

ఈశాన్య రాష్ట్రాలలో పెద్ద ఎత్తున కాఫీ సాగుకు సన్నాహాలు

విశాఖపట్నం, జూన్ 24— కాఫీబోర్డు వారు ఈశాన్య రాష్ట్రాలలో పెద్దఎత్తున కాఫీ తోటలను అభివృద్ధి చేయడానికి సంకల్పించింది.

ఈ ఐదు రాష్ట్రాలు అస్సాం, మిజోరం, మేఘాలయ, నాగాలాండ్, అరుణాచల ప్రదేశ్‌లలోని సమారు ఆయిదువేల ఎకరాలలో కాఫీ తోటల సాగుకింద తీసుకొని రావడానికి ఒక కార్యక్రమాన్ని రూపొందించింది.

ప్రణాళిక సంవత్సరం నూతనపేరకు విశాఖపట్నంలోని కాఫీ బోర్డు వైస్‌చైర్మన్, వైంటిఫిక్ ఆఫీసర్లతో కూడిన ఒక పరిశీలక బృందం ఇటీవల అస్సాం, మేఘాలయ, మిజోరంలలో సర్వే జరిపి కాఫీ తోటల పెంపకానికి అనువైన స్థలం వున్నట్టు తమగుర్తించారు

ఆ ప్రాంతాలలో పెద్దఎత్తున కాఫీ తోటలు పెంచడానికి అక్కడి వాతావరణం అనుకూలంగా వున్నట్లు కనుగొనబడిందని బోర్డు అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ అహోబిలరావు విలేకరులకు చెప్పారు.

ఈశాన్య రాష్ట్రాలలోని పాత కాఫీ తోటల పరిస్థితిని అభివృద్ధీకరించడానికి ప్రోత్సాహకరంగాను వున్నట్టు సర్వేలో వెల్లడైనదని అయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంతాలలో పెద్దఎత్తున కాఫీ తోటలు పెంచే కార్యక్రమాన్ని చేపట్టే ఉద్దేశంతో వున్నదన్నారు.

అస్సాం, మిజోరంలలోని కాఫీ తోటల గురించి శ్రీ అహోబిలరావు వివరించారు.

విశాఖ, కాకినాడ రేవులవద్ద సౌకర్యాలు

శాసనమండలిలో మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 24— వరంగల్ జిల్లాలో ఎరువుల ఎంపికి విషయంలో వచ్చిన ఫిర్యాదులపై జిల్లా కలెక్టరు వ్యవసాయ శాఖ డైరెక్టరు విచారణ జరిపారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జె. దామోదర్ రావు మొన్న శాసనమండలిలో చెప్పారు.

శ్రీ ఎల్. ఎస్ రాజు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, అధికారి దుర్వినియోగంతో సంబంధంవున్న అనేక మంది అధికారులను శిక్షించడం జరిగిందని. ఎరువులు సర్పించుటలు, తదితర అవకతవకలపై పర్యవేక్షణ జరిగిందని మంత్రి అన్నారు.

ఈ సందర్భంగా అంతరంగిక భద్రతా చట్టం కింద అనేక మంది అవకతవకలను నిర్బంధంలోకి తీసుకొని, తదుపరి విడుదల చేయడం జరిగిందని శ్రీ దామోదర్ రావు తెలియజేశారు.

శ్రీ ఎ. చెంగల్ రెడ్డి వేసిన ముఖ్యప్రశ్నకు వాణిజ్య శాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు సమాధానమిస్తూ, రాష్ట్రంలోని రేవుల ద్వారా జరగడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ వహిస్తున్నదని చెప్పారు. మరిన్ని వస్తువులను ఎగుమతిచేయడం కోసం కాకినాడ, విశాఖపట్నం రేవులవద్ద అవసరమైన సౌకర్యాలను కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం యత్నిస్తున్నదని అయన అన్నారు.

సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం

సల నిర్ణయ సమస్య: త్వరలో కేంద్రబృందం రామగుండం రాక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూన్ 27— దేశంలో సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించడానికి కేంద్ర ఇంధనాల మంత్రిత్వశాఖ నియమించిన నిపుణులసంఘం ఈ నెలాఖరుకు రామగుండంసందర్శిస్తుంది.

ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నిన్న సాయంత్రం ఇంధనాల శాఖ మంత్రి శ్రీ పి. రామచంద్రన్‌ను కలుసుకొని, సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు దక్షిణాదిలో రామగుండం ప్రాంతం అన్నివిధాలా తగినదని వివరించారు. అత్యంత పరిస్థితిలో విద్యుచ్ఛక్తి అందుబాటులోకి కాకుండా, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలకు కూడా సప్లయి చేయవచ్చునని ఆయన చెప్పారు. ఆ అభిప్రాయం పట్ల శ్రీ రామచంద్రన్ సుముఖంగా వున్నట్లు తెలుస్తున్నది.

శ్రీ పట్నాయక్‌తో చర్చలు

శ్రీ వెంగళరావు ఉక్కు శాఖ మంత్రి శ్రీ బిజూ పట్నాయక్‌ను నేటి ఉదయం కలుసుకొన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం జాప్యం జరుగడం కాని, ఆపివేయడం గాని జరగవచ్చునన్న అనుమానాలను శ్రీ పట్నాయక్ తొలగించారు. పార్లమెంటు ప్రస్తుత సమావేశం తరువాత తాను ఆంధ్రప్రదేశ్ సందర్శిస్తానని శ్రీ పట్నాయక్ చెప్పారు.

విదేశీ సహాయంతో రాష్ట్రంలో అల్యూమినియం ఫ్యాక్టరీ ఏర్పాటు సమస్యను కూడా తాను చర్చించినట్టు శ్రీ వెంగళరావు 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో చెప్పారు.

కేంద్ర రంగంలో నిర్మించే ఆ ఫ్యాక్టరీకి సహాయం చేయడానికి సోవియట్ యూనియన్, అమెరికాలతో పాటు, మరికొన్ని ఇతర దేశాలు సంసిద్ధతను తెలియజేశాయి.

శ్రీమతి గాంధీతో చర్చలు

శ్రీ వెంగళరావు నేడు శ్రీమతి ఇందిరా గాంధీని కూడా కలుసుకొని చర్చలు జరిపారు. నేడు ప్రధాని శ్రీ మొరార్జీ, హోం మంత్రి శ్రీ చరణ్‌సింగ్‌ను కూడా కలుసుకోవచ్చు.

పోలీసు స్టేషన్‌లో స్త్రీ మృతి

(1 వ పేజీ తరువాయి)

రమణమ్మపై అనుమానం వున్నట్లు కూడా ఫిర్యాదు చేశాడు. భర్త అదేవయ్యతో రగా దాసరి అమె తన ఇంటికివచ్చినట్లు పేర్కొన్నాడు. 30 వతేదీ తరువాత ఇంటికి రావడం మానివేసిందని ప్రవర్తన కూడా అనుమానాస్పదంగా వుందని.

ఫిర్యాదు అందగానే సబిన్‌స్పెక్టర్ శ్రీమతి రమణమ్మ ఇంట్లో వెతకాడు. అప్పుడు అమె ఇంట్లోలేదు. భర్తమాత్రం వున్నాడు.

ఇంట్లో వస్తువులు లభించలేదు. శ్రీమతి రమణమ్మ వచ్చిన తరువాత పోలీసు స్టేషనుకు తీసుకురావలసిందిగా ఒక కానిస్టేబుల్‌ను నియమించి సబ్‌ఇన్‌స్పెక్టర్ వెళ్ళిపోయాడు. అదేరోజు రాత్రి ఎనిమిది గంటలకు శ్రీమతి రమణమ్మను, అమె భర్తను పోలీసు స్టేషనుకు తీసుకు వచ్చి ప్రశ్నించగా బంగారుకడియాలను అపహరించింది. శ్రీమతి ఉమారెడ్డి సుబ్బమ్మ, అమె భర్త వెంకటేశ్వర్లుకు ఇచ్చినట్లు తెలియజేసింది. అయితే వారిని విచారించి విచారించగా వస్తువులు ఇవ్వలేదని చెప్పారు. రాత్రి బ్రొద్దుపోవడంవల్ల, నలుగురిని పోలీసు స్టేషన్ పరిధిలోనే వుంచుకోవలసిందిగా పోలీసులు ఆదేశించారు.

మరునాడు, అనగా నాల్గవ తేదీన మళ్ళీ విచారించగా బావా వస్తువులను అపహరించలేదని శ్రీమతి రమణమ్మ చెప్పింది. విరితోపాటు, మరో కేసుకు సంబంధించిన సన్నం పెంచలయ్య, సన్నం సుబ్బయ్యలు పరిధిలో వున్నారు.

శ్రీమతి రమణమ్మ కాలకృత్యాలు తీర్చుకొనడానికి మరుగుదొడ్డికి వెళ్ళి ఎంతసేపటికి రాకపోగా, ఒక కానిస్టేబుల్ మధ్యాహ్నం 1.30 గంటలకు వెతకగా, ఆమె మృతదేహం స్టేషన్ వెనుకవున్న బావిలో కనుపడిందని మంత్రి ప్రకటనలో పేర్కొన్నారు.

మరునాడు, మృతి వార్త తెలిసి, సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ శవాన్ని పరీక్షకు పంపించినట్టు మంత్రి చెప్పారు.

శ్రీ ఓంకార్ ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ పోలీసులు బాగా దెబ్బలు కొట్టడంవలనే మృతిచెందిందని, అందువలన వేరం రాకుండా దెహాన్ని దానిలోనే అత్మహత్య చేసుకొన్నట్టు దుజువు చేయడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

మిర్యాలగూడలో పది లక్షలతో 80 దుకాణాలు

—నిర్మాణానికి పంచాయతీ సన్నాహాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మిర్యాలగూడ, జూన్ 24 — నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో స్థానిక గ్రామ పంచాయతివారు పదిలక్షల రూపాయల వ్యయంతో 80 దుకాణాల నిర్మాణ పథకాన్ని చేపట్టారు.

ఆదికారుల అనుమతిని పొందిన వెంటనే మిర్యాలగూడ పాలకవర్గంలో 80 దుకాణాలను నిర్మిస్తామని పంచాయతి సర్పంచ్ శ్రీ రాపోజు సత్యనారాయణ 'ఆంధ్రజ్యోతి' విలేకరికి తెలిపారు.

గ్రామాభివృద్ధి

మిర్యాలగూడ పట్టణ అభివృద్ధితో పాటు పంచాయతీ ఆదాయంకూడా పెరుగుతున్నది.

ఒకప్పుడు పంచాయతీకిపన్నులరూపేణా తక్కువగా సంవత్సరానికి రెండులక్షలరూపాయలు వస్తుండేవి. అలాంటి పంచాయతీ ఆదాయం ఈ సంవత్సరం దాదాపు 18 లక్షల రూపాయల వరకు పెరిగినది.

పెరిగిన ఆదాయంతోపాటు పట్టణాభివృద్ధి పనులను కూడా చేపడుతున్నారు.

పట్టణంలో నూతన బారురోడ్ల నిర్మాణం కొరకు 2,14000 రూపాయలు ఉన్న చిన్న పనులలో బండిరాళ్ళను పరచడానికి అరలక్ష పాగోర్ రోడ్డులో ఎదిపావుల నిర్మాణం కొరకు లక్ష 20 వేల రూపాయలు వీధి దీపాలకొరకు అరలక్ష ఖర్చుపెడుతున్నారు.

పరీక్షా ఫలితాలు

మిర్యాలగూడ, జూన్ 24— ఇటీవల ప్రకటించిన ఇంటర్ మీడియట్ పరీక్ష ఫలితాలలో మిర్యాలగూడ జూనియర్ కాలేజి నుంచి పరీక్షవ్రాసిన విద్యార్థులలో 37 శాతం ఉత్తీర్ణులయ్యారు.

బాలికల పాఠశాల

మిర్యాలగూడ, జూన్ 24— ఇటీవల మూత పడిన మిర్యాలగూడ బాలికల పాఠశాల నిర్మాణం త్వరగా జరగాలని కోరుతూ శ్రీయుతులు కె. ఎస్. ప్రసాద్, బోనాల మోహనరావు, ఇ. తండ్రు, వి. మధుగవర్నరుకు, ముఖ్యమంత్రికి, విద్యామంత్రికి విజ్ఞాపనలు పంపారు.

మూతపడిన బాలికల పాఠశాల పునరుద్ధరణ జరగాలని కోరుతూ దాదాపు వెయి మంది విద్యార్థినీ, విద్యార్థులతో పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ రాష్ట్ర కమిటీల కన్వీనర్ల ఎన్నిక

న్యూఢిల్లీ, జూన్ 24— కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ 15 రాష్ట్ర కమిటీలకు కన్వీనర్లను ఎన్నుకొన్నది. ఆంధ్రప్రదేశ్ కమిటీ కన్వీనర్‌గా శ్రీ పి. రాజగోపాల నాయుడు ఎన్నికైనారు.

పారిశుద్ధ్య కార్మికులకు పది అదనపు క్వార్టర్లను నిర్మించే నిమిత్తం కరైకాల్ మునిసిపాలిటీ 1.61 లక్షల రూపాయలను మంజూరుచేసినట్లు కరైకాల్ వార్త.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము—అటవీ శాఖ

లాగింగు డివిజను-II, రాజమండ్రి

టేకు మరియు మారుజాతి కలప, వంట చెరకు, బొగ్గు మరియు వెదురు వేలము

డిపో పేరు	తేది — కాలము	వరకు వివరము
గవర్నమెంటు టింబరు డిపో, రాజమండ్రి.	5-7-'77 మరియు 25-7-'77 గం. 9-00 ల	సుమారు 300 ఘ. మీ. కలప జాతి మరియు లాట్లు వారీగా. సుమారు 20,000 వెదురు లాట్లు వారీగా. సుమారు 800 బొగ్గు బస్తాలు.
గవర్నమెంటు టింబరు డిపో, దివాన్ చెరువు.	6-7-'77 గం. 9-00 ల	సుమారు 300 ఘ. మీ. కలప జాతి మరియు లాట్లు వారీగా.
గవర్నమెంటు టింబరు డిపో, మారేడుమిల్లి.	29-6-'77 15-7-'77 గం. 10-00 ల	50 ఘ. మీ. మారుజాతి కలప. సుమారు 1000 ఘ. మీ. మారుజాతి వంటచెరకు.
గవర్నమెంటు టింబరు డిపో, చెరుకుపాలెం.	19-7-'77 గం. 10.00 ల	సుమారు 90 ఘ.మీ మారుజాతి వంట చెరకు
గవర్నమెంటు టింబరు డిపో, కొత్తపేట.	12-7-77 22-7-77 గం. 10-00 ల	సుమారు 1,00-000 వెదురు లాట్లు వారీగా
	12-7-77 గం. 8-00 ల	సుమారు 100 ఘ.మీ పేకు కలప లాట్లు వారీగా

విశదమైన వరకు వివరము ప్రతి పాటకు ముందుగా తెలియజేయబడును. ఇతర మరిన్ని వివరములకు, మండల అటవీశాఖాధికారి, లాగింగు డివిజను-II, రాజమండ్రిని సంప్రదింతువలెను

(సం.) వి. యన్. వి. యన్. మూర్తి,
మండల అటవీశాఖాధికారి.

610/Advt/77/22-6-77

గుజరాత్ సేవింగ్స్ "తిరుమల గ్రూపు"లో

200000

బహుమతి

ఇతర అదనపు బహుమతులు

(రెండు) రు. 100000 ★ ఒకటి రు. 50,000

రెండు రు. 25,000 ★ రు. 18,000 మరియు

61 వేల ఇతర ఆకర్షణీయ బహుమతులు

"తిరుమల గ్రూపు" లో నేడే పొదుపు చేయండి

రు. 23/- పాస్ బుక్ ఒక్కంటికి

గుజరాత్ సేవింగ్స్

ఆంధ్రప్రదేశ్ బ్రాంచీలు :

1] 8-1-761, బ్యాంక్ స్ట్రీట్, కోఠి. తాజ్ హోటల్ ఎదుటగా. హైదరాబాదు-1. ఫోన్ 58706

2] గాంధీనగర్, కోల్వారి బిల్డింగు, వీమెంట్ రోడ్, విజయవాడ-3. ఫోన్ 72152

3] 40-22-8, మెడిపైన, స్టేషన్ రోడ్ విశాఖపట్నం-530016

4] 1-6-51 మార్కెట్ రోడ్, క్లాక్ టవర్ సెంటర్, జగిత్యాల (ఫోన్లు) కరీంనగర్ జిల్లా

5] డాక్టరు మబెదార్స్ క్లినిక్, గాంధీచౌక్, సికాబాద్.

6] 1-6-5, కాచిగూడ రోడ్, కరీంనగర్

7] రాష్ట్రపతి రోడ్, గాయత్రి బిల్డింగ్ సికింద్రాబాద్

8] 3-8-27 పాతబజార్, మహబూబ్ నగర్

9] డా. నెం. 43-11-40 నేరెళ్ళ బిల్డింగు ఏలూరు రోడ్డు, గుంటూరు-3

10] 18/177 నెహ్రూరోడ్, కర్నూల్

11] 8-24 151, కె.వి.పి బిల్డింగ్, మెయిన్ రోడ్డు, రాజమండ్రి.

12] 71, అంధ్రబ్యాంక్ బిల్డింగు, 111 పరోటపేదేవిరోడ్డు, కోరమండల్ ఎదుటగా సికింద్రాబాద్-500 003

13] పి. ఆర్. రావు బిల్డింగు, మెయిన్ రోడ్డు, కాకినాడ.

14] పి. వి. ఎస్. మానవన్, శేషా సినిమా పక్కన, ఏలూరు

15] బస్టాండువద్ద, పి.టి. నిర్మల్.

16] 21/186 వ్యవసాయ వర్కర్ పాపాహెడ్ పక్కన, కడప.

17] 37-1-238 క్రాంతి రోడ్డు, ఒంగోలు.

18] శంకర్ భవన్, రింగురోడ్డు శ్రీకాకుళం.

19] 7-142, ప్రకాష్‌రోడ్డు, అనంతపూర్

20] 10, జె.వి. ముప్పవరపు బిల్డింగ్స్, బ్రాంకురోడ్డు, నెల్లూరు.

21] 6, మేడమీద - అన్నపూర్

పొదుపు పెంపుదలను బ్యాంకులు అభిలషిస్తాయి

1. పొదుపు చేసే అలవాటుని అలవర్చడానికి బ్యాంకులలో పొదుపు ఖాతాలు నిర్దేశింపబడ్డాయి. పొదుపు కార్యక్రమాన్ని ప్రోత్సహించేందుకు పొదుపు డాక్లు 5 శాతం వడ్డీని (చిన్న బ్యాంకులలోను, సహకార సంస్థలలోను వడ్డీ స్వల్పంగా హెచ్చుగా ఉంటాయి) అందచేయడం జరుగుతుంది.
2. ప్రస్తుతం సేవింగ్స్ అకౌంట్సుని చాలా వరకు కరెంటు అకౌంట్సుగా ఉపయోగించడం జరుగుతుంది. మూడవ వ్యక్తికి డబ్బు చెల్లించడానికి చెక్కులను ఉపయోగించడం జరుగుతుండేది.
3. కాని, రెండు రకాలైన పొదుపు ఖాతాలను 1977 జులై 1వ తేదీ నుంచి పొంది పుంజవలసిందని అన్ని బ్యాంకులను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశించింది. సేవింగ్సు అకౌంట్స్ సంవత్సరానికి 5 శాతం వడ్డీని సంపాదిస్తుంది. చెక్ సౌకర్యంవున్న సేవింగ్స్ అకౌంటులు సంవత్సరానికి 3 శాతం వడ్డీని సంపాదించగలదు.
4. ఆ ఆదేశాన్ని అవరణలో పెట్టడానికి అమలపరించవలసిన నిబంధనల్ని ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ పొందుపరచింది.

సేవింగ్స్ డిపాజిట్ అకౌంటులు

- వాస్తవమైన పొదుపు.
- చెక్స్ సౌకర్యం లేకపోవడం
- సంవత్సరానికి అర్థ సంవత్సరంలో విత్ డ్రా స్లిప్పు ద్వారా 50 పర్యాయములు డబ్బు తీసికోవడం అనుమతింపబడింది.
- కనిష్ఠం రూ. 5/- అయినా ఖాతాలో జమచేయబడి ఉండాలి.
- * స్వల్ప మొత్తంలో నిలవ ఉండి, అధిక మొత్తంలో డబ్బుని తీసికోవడం జరిగినట్లయితే సమంజసమైన సర్వీసు చార్జీలు వసూలు చేయడం జరుగుతుంది.
- వంద రూపాయలకు 3 శాతం వడ్డీ (చిన్న బ్యాంకులలోను, సహకార సంస్థలలోను వడ్డీరేటు స్వల్పంగా హెచ్చు మొత్తాలలో వుంటుంది) చెల్లించబడుతుంది.

చెక్ సౌకర్యాన్ని అభిలషిస్తున్నారా?

5. సేవింగ్స్ అకౌంట్ కలిగివున్న డిపాజిటర్లు పొదుపు ఖాతాలున్న అందరికి చెక్‌బుక్‌లు వుంటాయి. గమనించండి.
6. చెక్‌బుక్ సౌకర్యాన్ని అమలపరిస్తూ 3 శాతం వడ్డీని సంపాదించాలని అభిలషిస్తున్నారా లేదా చెక్‌బుక్‌ను తిరిగి ఇచ్చి 5 శాతం వడ్డీని సంపాదించాలని కోరుకుంటున్నారా దయచేసి 1977, జూన్ 29 వ తేదీలోపుగా ఈ క్రింది పొందుపరచిన విధంగా మీ బ్యాంక్‌కు వ్రాయండి

అయ్యా!

మీ బ్రాంచిలో.....పేరున ఉన్న..... నెంబరుగల సేవింగ్స్ అకౌంట్ కలిగి ఉన్న నేను చెక్ సౌకర్యాన్ని కొనసాగించరాదని అభిలషిస్తున్నాను. ఉపయోగించని చెక్ పత్రాలను వాపసు చేస్తున్నాను. దయచేసి సంవత్సరానికి 5 శాతం వడ్డీని పొందుటకుగాను నా అకౌంటును సేవింగ్సు డిపాజిట్ అకౌంటుగా మార్చగలరు.

సం.....

7. బ్యాంకువారు పైన పొందుపర్చిందిన పత్రం పొందియెడల మరియు మిగిలిన చెక్ పత్రాలను 1977 జూన్ 29 వ తేదీలోపు వాపసు చేయబడిన ఎడల మీ ఖాతా చెక్‌బుక్ సౌకర్యంతో సేవింగ్సు బ్యాంకు ఖాతాగానే కొనసాగుతుంది. మరియు మీకు సంవత్సరానికి 3 శాతం వడ్డీని మాత్రమే పొందాల్సివుంటుంది.

త్వరగా ఒక విన్నయానికి రండి.

ISSUED IN PUBLIC INTEREST BY
INDIAN BANKS' ASSOCIATION

SA/IBA/1

వ్యవసాయ మార్కెటు కమిటి
వినుకొండ
టెండరు నోటీసు

వినుకొండ వ్యవసాయ మార్కెటు కమిటిలో, వినుకొండ మార్కెటు యార్డు నందు ఈ దిగువ పనులు చేయుటకు వేరువేరు సీలువేసిన టెండర్లు ఏ డబ్లియు డి (ఆర్ అండ్ బి), పబ్లిక్ హెల్తు మరియు జిల్లా పరిషత్ కార్యాలయములలో రిజిష్టరు కాబడిన కంట్రాక్టరుల నుండి ది. 16-7-77 సాయంకాలము 3-00 గంటలవరకు మార్కెటు కమిటి సెక్రటరీ గారిచే వినుకొండ మార్కెటు కమిటి కార్యాలయములో స్వీకరింపబడి అదేరోజు సాయంకాలము 4-00 గంటలకు పనిరు టెండర్లు హాజరు కాండిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును.

క్రమ సంఖ్య	పని వివరము	అంచనా వేయబడిన విలువ	బిడ్ సెక్యూరిటీ	టెండరు ఫారీదు	కాంట్రాక్టు స్వభావము
		రు.	రు.	రు.	
1.	100 x 60' నైజు గల గోదాము కు ట్రస్సులు మట్టిడ్డి సమ్మిళితం చేయుట	20 000/-	500/-	10/-	యస్.యస్.
2	పబ్లిక్ లెట్రిన్సు మరియు బాత్ రూముల నిర్మాణం	20 000/-	500/-	10/-	"

టెండరు షెడ్యూలు మరియు నిబంధనలు వినుకొండ మార్కెటు కమిటీ కార్యాలయములో 7-7-77 నుండి 9-7-77 వరకు ఉదయం 11 గంటలనుండి సాయంకాలము 4 గంటలవరకు పైన ఉపహరించిన ఖరీదు చెల్లించి పొందవచ్చును. టెండరు షెడ్యూలు కొన్న ఖరీదు ఎట్టి పరిస్థితులలోను తిరిగి ఇవ్వబడదు. షెడ్యూల్సు పోస్టులో పంపబడవు. పై పనులలో వారాన్నుసరించి ప్రాధాన్యం ఇవ్వబడును. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళలందు తెలిసికొనవచ్చును.

(సం) వి. వి. నరసింహం
సెక్రటరీ ఐ.సి. వినుకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ వినుకొండ

(సం) భవనం రామిరెడ్డి
చైర్మన్ వ్యవసాయ మార్కెట్ కమిటి వినుకొండ

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-520010. Editor: Nanduri Ramamohana Rao

నోటిఫికేషన్
ఆంధ్రా యూనివర్శిటి

గుంటూరు, తెనాలి, విజయవాడ మరియు బాడికొండలలో వున్న కళాశాలలనుండి 1977 ఏప్రిలలో జరిగిన బి.ఎ., బి.ఎస్.సి., బి. కామ్ (న్యూస్కీము) డిగ్రీ పరీక్షలకు హాజరైన అభ్యర్థులయొక్క మార్కుల స్టేట్‌మెంటులు, ప్రొవిజనల్స్ మరియు మైగ్రేషన్ సర్టిఫికెట్లు-రిజిస్ట్రార్, నాగార్జున యూనివర్శిటి, నాగార్జునసాగర్, గుంటూరువారిచే ఇవ్వబడును.

(బై ఆర్డరు)
యూనివర్శిటి ఆఫీసు వాల్తేరు. తేది: 15-6-77
సి హెచ్. శ్రీరామమూర్తి, కంట్రోలరు అఫ్ ఎగ్జామినేషన్స్.

నింబ్‌కర్ ప్రత్తిని పండించే రైతులకు హెచ్చరిక

నింబ్‌కర్ ప్రత్తివిత్తనాలను సరఫరాచేసే మా కంపెనీ బ్రాంచి ఆఫీసు ఈ నెల 22 వ తేదీన గుంటూరు రాజాస్ గార్డెన్‌లో తెరువబడినది.

ప్రతి విత్తనాలు కావలసినవారు మా కంపెనీలో విత్తనాలతో విత్తనములు పొందవచ్చును. ప్రస్తుతం మార్కెట్‌లో మా కంపెనీపేరుతో నకిలి విత్తనాలు అమ్ముతున్నట్లు తెలుస్తున్నది. మా కంపెనీ విడుదలచేసే విత్తనాల సంచులపై లాట్ నెం: బాగ్ నెం: సీలు పేడ్‌మార్కు గుర్తు వుండును. ఈ విధమైన గుర్తులు లేని విత్తనాలను స్థానికంగా ఇతరుల్లోకొన్న మా కంపెనీ ఎట్టి బాధ్యత వహించకూడదని రైతులు గుర్తించాలని మా ప్రార్థన.

ఇట్లు.
నింబ్‌కర్ సీడ్సు & అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ కంపెనీ (ప్రై) లిమిటెడ్,
(సేల్స్ ఆఫీసు-పూనా)
కళ్యాణమండపం రోడ్డు
రాజాస్ గార్డెన్, గుంటూరు-1.

ఆంధ్రప్రదేశ్‌లోని ఓటర్ల జాబితాలో మార్పులు
మీరు ఓటరు కారా?

అర్హులైన ఓటర్లందరినీ నమోదుచేసుకొను కార్యక్రమం 1-6-1977 నుండి చురుకుగా సాగుతున్నది. ఇప్పటికీ ఓటర్ల జాబితా తయారుచేయువారు మీ ఇంటిని దర్శించి వివరములు నమోదుచేసుకుని వున్నారు. ఓటర్ల జాబితా తయారుచేయు వారు మీ ఇంటిని దర్శించి వుండక, ఎమ్యూనరేషన్ ఫారము దూస్తి చేసి కాపీ ఇవ్వకపోతే దయచేసి వెంటనే దిగువ అధికారులను సంప్రతించండి.

సమీపపు రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు లేక తహసిల్దారు ... పౌరగ్రంథాలలో

హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ జంట నగరాలలో

మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ యొక్క వర్కిల్ ఆఫీసులకు సంబంధించిన డిప్యూటి కమిషనర్లు
అడిషనల్ కమిషనర్ (రెవెన్యూ) మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ (ఫోను నెం. 57796 లేక 57763)
హైదరాబాద్ ప్రాంతము

అసిస్టెంట్ కమిషనర్, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్, ఫోను నెం. 72012 .... సికింద్రాబాద్ ప్రాంతము

ఓటర్ల జాబితాలో నమోదు చేసుకునే కార్యక్రమమునకు ఆఖరు తేదీ: 30-6-1977

కె. బి. లాల్
చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసరు

606/Advt/77/21-6-77

కేవలం 110 రోజుల్లోనే గ్యారంటీగా పంట.
మీరే గనక మహికో వారిచే పరిశోధనచేయబడిన
ఎమ్ఎమ్ హెచ్-1 మొక్కజొన్న విత్తనం వాడితే
ముఖ్యమైన లక్షణాలు:
* తెగుళ్ళను నిరోధిస్తుంది.
* తప్పకుండా మొలకెత్తుతుంది.
* అధిక దిగుబడి.
* స్వయంసిద్ధమైన శుద్ధిగలది.
* అనుపమానమైన శుద్ధతగలది.
కనుక పంట తరుణంలో ఎమ్ఎమ్ హెచ్-1 విత్తనాన్నే తప్పనిసరిగా వాడండి.
నాణ్యతగల విత్తనం అంటే
mahyco
మహారాష్ట్ర హైబ్రిడ్ సీడ్స్ కంపెనీ లి.,
పోస్టు బాక్సు నం. 27,
సర్దార్ పటేల్ రోడ్, జాల్నా-431 203
TOM & BAY/MH-7740 (A) (L)

డిస్ట్రిబ్యూటర్లు: (1) మెస్సర్స్ ఎరసాని కొట్టంరెడ్డి అండ్ సన్స్, గ్రెయిన్ మార్కెట్, వరంగల్లు-505002, ఫోన్ 336 (2) మెస్సర్స్ జి. వి. కృష్ణమూర్తి అండ్ కో, 7-బి, పి. వి. కె. నాయుడు కూరగాయల మార్కెట్, ట్రంకురోడ్డు గుంటూరు-522003 ఫోన్ 22148. (3) మెస్సర్స్ గొల్ల వెంకట నారాయణపెట్టి, 3/261. బైర్‌మల్ వీధి. నంద్యాల-518501 ఫోన్ 341. (4) మెస్సర్స్ నిమ్మల ప్రభాకరరెడ్డి అండ్ కో. మహాత్మాగాంధీరోడ్డు. అదిలాబాదు-504001 ఫోన్ 222. (5) మెస్సర్స్ రామాహైబ్రిడ్ సీడ్స్ కార్పొరేషన్, గాంధీచౌక్ ఖమ్మం-507001 ఫోన్ 636. (6) మెస్సర్స్ సాయిబాబా ఏజెన్సీస్, 7-1-150 గౌషలారోడ్డు, నిజామాబాదు ఫోన్ 861.

వింబుల్డన్ టెన్నిస్ పోటీలు

మహిళల సింగిల్స్‌లో వూల్రిడ్జ్‌పై క్రిస్ ఎవర్ట్ గెలుపు

లండన్, జూన్ 24— ఇక్కడ జరుగుతున్న వింబుల్డన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నిన్న మహిళల సింగిల్సలో ప్రమత వింబుల్డన్ ఛాంపియన్ క్రిస్ఎవర్ట్ (అమెరికా) విన్నీ వూల్రిడ్జ్‌పై 6.0. 6.2 స్కోరుతో గెలుపొందారు. ఎవర్ట్, వూల్రిడ్జ్‌ను 36 నిమిషాలలో ఓడించారు.

22 ఎళ్ళ వయస్సుగల మిస్ ఎవర్ ఇప్పుడు ప్రేసీ ఆసన్ (అమెరికా)తో అడవలసి వుంది. ఎవర్ ఇప్పటికి ఈ పోటీలలో మొదటి నిమిషపు మ్యాచ్‌లలో గెలుపొందారు.

మహిళల సింగిల్స్‌లో ఇతర పోటీలలో ఎస్. బార్కర్ (ఇంగ్లండ్) ఎ. కియోమురా (అమెరికా)ను, జె అంటోని (అమెరికా) రీడెర్ (వ. జ)ని. హల్లాడే (అమెరికా) జి. మెక్డాడే (ద, ఆఫ్రికా)ను. డి. బాషోవ్ (ద. ఆ) ఎల్. హంట్ (ఆస్ట్రేలియా)ను ఓడించారు.

అలాగే డి. బోర్నర్ (ఆస్ట్రేలియా) కె, హార్వర్ (అమెరికా)ను, అంటోనిప్లిస్ (అమె) బి. స్వార్త్ విరుగ్ (డెన్మార్క్)ను జెసోంక్ (యుగో) ఉరన్ బురి (ఆస్ట్రే)ను ఓడించారు.

పురుషుల సింగిల్స్ మూడవ రౌండ్‌లో మార్టిన్ (అమెరికా) విలాస్ (అర్జెంటీనా)ను. బర్గ్ (స్వీడన్) ఎస్. పిరిక్ (యుగో)ను ఓడించారు.

ఇంగ్లండ్, ఆస్ట్రేలియా జట్లమధ్య క్రికెట్ పోటి

ఆక్స్‌ఫర్డ్, జూన్ 24—ఆస్ట్రేలియా జట్టుతో ఇక్కడ జరుగుతున్న రెండురోజుల క్రికెట్ పోటీలో నిన్న మొదటిరోజున ఆట ఆడుతున్న కంబైన్డ్ యూనివర్శిటి జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 25 పరుగులు చేసింది. ఈ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా కన్నా 58 పరుగులు వెనుకబడివుంది

స్కోరు: మొదటి ఇన్నింగ్స్: కంబైన్డ్ యూనివర్శిటి 130. ఆస్ట్రేలియా వారుగు వికెట్లకు 188 పరుగులతో డిక్లేర్.

కలకత్తాలో సీనియర్ డివిజన్ ఫుట్‌బాల్ పోటీలు

కలకత్తా, జూన్ 24 — సీనియర్ డివిజన్ ఫుట్‌బాల్ లీగ్ పోటీలలో నిన్న మోహన్ బేగన్ జట్టు బాటా ఎస్.సి.జట్టును 50 స్కోరుతో ఓడించింది.

జైపూర్‌లో ప్రపంచ మహిళా హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలు

జైపూర్, జూన్ 24—వాల్డన్ వరల్డ్ కప్ మహిళా హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలు స్థానిక సవాయ్‌మాన్‌సింగ్ స్టేడియంలో వచ్చే జనవరి ఎడవ తేదీ నుంచి జరుగుతాయి.

ఆకాశవాణి

ఆదివారం, జూన్ 26

విజయవాడ

ఉ॥ 6-55 జిల్లా సమాచారలేఖ. 7-15 జానపదగేయాలు. 7-30 చెప్పుకుంటా. 7-35 ప్రబోధం. 7-45 చిత్రతరంగిణి. 8-30 బొమ్మరిల్లు. 9-10 పిక్నిక్ పిల్ల. కుంజమణి: వేణువు. మ॥ 11-45 చిత్రతరంగిణి. 12-00 దర్శనందేహాలు. 1-10 చిత్రతరంగిణి. 1-30 రంగవల్లి ఎ స్త్రీల కార్యక్రమం. 2-10 తల్లవల్లి కృష్ణమూర్తి: గానం. 3-00 గోపాలుడు ఒక పొరుడు-నాటకం. రచన: ఆదివిష్ణు. పా॥ 5-15 బుర్రకథ/భజనావళి. 6-30 పరవ వినోదిని. 6-45 ఇరవై ఏళ్ళనాటి మాట. 8-30 ఉభయ కుశలోపరి. 9-15 అమర వాణి. 10-00 ఎం. వెంకటేశ్వర్లు భాగవతార్ చే హరికథ.

హైదరాబాద్-బి

ఉ॥ 6.10 రక్తకిరంజని కృష్ణశాస్త్రి కృతులు. 6-50 చిత్తూరు జిల్లా సమాచారలేఖ. 7-15 జానపదగేయాలు. 7-30 స్తుతి మాల. 7-45 చిత్రసీమ. 8-30 మాటలే వస్త్రాలిరావు: గానం. 9-45 చిత్రసీమ. మ॥ 11-45 చిత్రసీమ. 12-00 డి రాఘవాచారి: గానం. 1-00 చిత్రసీమ. 1-30 రంగవల్లి కాలాతీత వ్యక్తులు - డాక్టరు పి. శ్రీదేవి నవల ఆధారంగా రచించిన నాటకం. 2-10 బాలవినోదం. 3 00 గోపాలుడు ఒక పొరుడు-నాటకం పా॥ 5-15 డి. రాఘవాచారి: గానం. 5.30 లలిత సంగీతం: జి. శ్యామలానాథ్. 7-15 కల్లు-నాకిలి. 8-05 మీరు కోరిన పాటలు. 8-40 వాద్యగోష్ఠి 10-00 హరికథ.

విశాఖపట్టణం

ఉ॥ 7-35 సుస్వర సంగీతం టి. రామసుబ్బారావు: గానం. 7-45 మధురిమ. 9.10 ద్వారం దుర్గాప్రసాదరావు: వయొలిన్. ముళ్ళపూడి శ్రీరామమూర్తి: వ్యవసాయం. 12 00 మధుమంజరి. 1.10 మధురిమ 3-00 గోపాలుడు ఒక పొరుడు-నాటకం. సా॥ 5-30 గిరిజమల కార్యక్రమం. 7-15 పల్లెసీమల-మన వ్యవసాయ ప్రతి రూపకం సమర్పణ: వై. జి. రెడ్డి. 10-00 హరికథ.

కడప

ఉ॥ 7-45 చిత్రాంజలి. 8 30 కర్ణాటక సంగీత సభ. మ॥ 12-05 సంగీత మధుర. 1-00 చిత్రలహరి. సా॥ 5-15 చిత్రమాల. 6-30 లయవిన్యాసం: పి. ఎం. ముత్యాలయ్య: డోలు. 8-05 రాగాంజలి. 10 00 ఎం. వెంకటేశ్వర్లు భాగవతారి చే హరికథ.

N. B. C.
Taper Roller Bearings

భారతదేశంలో ప్రప్రథమముగా అమెరికావారి పర్యవేక్షణలో తయారుకాబడిన
టేపర్ రోలర్ బేరింగు
N.B.C. బేరింగు మాత్రమే
Distributors for Andhra:
ESWAR AGENCIES
అతరైజ్డ్ స్టాకిస్టు:
ది ఈశ్వర ట్రేడింగ్ కంపెనీ
కాన్వెంటు స్ట్రీట్,
విజయవాడ-520 001.
Grams: "HARDWARE"
Phone: 73563

Soujanya

కావలెను

జీతం పద్ధతిపై ఆంధ్రరాష్ట్ర మంతటా ట్రాన్సిస్టర్లను వాయిదాల పద్ధతిపై అమ్ముటకు సేల్స్ రిప్రెజెంటేటివ్‌లుగా పనిచేయుటకు స్త్రీలు మరియు పురుషులు కావలెను. సమూలాలకు రు. 300ల క్యాష్ డిపాజిట్ అవసరం.

సంప్రదించండి
జనరంజనీ ఇన్వెస్ట్‌మెంట్స్
కెనరా బ్యాంకు ఎదురువీధి, అబిడ్ రోడ్,
హైదరాబాద్. ఫోన్: 34189.

ద్వితీయ వర్ధంతి సంస్మరణ

మా ప్రియతములు
కీ. శే. యం.
మల్లయ్యగారు

దివంగతులై రెండు సంవత్సరాలు గడచినా. మా జ్ఞాపకాలలో మా హృదయాలలో మీ రూపము సదా ప్రత్యక్షంగా మెదులుతున్నది. మీ ఆత్మ ప్రశాంతతకు కన్నీటి శ్రద్ధాంజలి ఘటించు

భార్య: వజ్రమ్మ, కుమారుడు: యాదగిరి, కోడలు, మనుమలు, మనుమరాలు.

లోగడ 'పెళ్ళిరోజు' చిత్రాన్ని నిర్మించిన M.S. శ్రీరామ్ అందించిన మరో మంచి చిత్రం!